RNI NO. TELTEL/2022/83470 ●manasakshi.in

# మనసాక్షి
మీకోసం

తెలుగు దినపత్రిక
ఎడిటర్: మల్లె నాగిరెడ్డి

నల్గొండ | హైదరాబాద్ | సంపుటి : 4. సంచిక :22 | బుధవారం 22 అక్టోబర్ 2025 | పేజీలు 8 | వెల: రూ.1.00 | epaper.manasakshi.in

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక.. 150కిపైగా నామినేషన్లు




-2లో

# పోలీస్ అంటేనే సమాజానికి ఒక నమ్మకం, భరోసా



విధి నిర్వహణలోఎందరో పోలీసుల ప్రాణార్పణం

అమరులను సంస్మరించుకోవడం మన విధి

అమరుల కుటుంబానికి అన్ని విధాలుగా అండ

నిజామబాద్ కానిస్టేబుల్ ప్రమోద్ కుటుంబానికి కోటి పరిహారం

మావోయిస్టులు జనజీవన స్రవంతిలో కలవాల్సిందే

ఈగిల్ టీమ్‌తో డ్రగ్స్ ముఠా అరికడుతున్నాం సైబర్ నేరాలపై పోలీసుల కృషి ప్రశంసనీయం పోలీస్ అమరవీరుల దినోత్సవం సందర్భగా రేవంత్ నివాళి



-2లో

తెలంగాణ పోలీస్ శాఖ దేశంలోనే అగ్రస్థానంలో కొనసాగాలని ఆశిస్తున్నట్లు చెప్పారు. తీవ్రవాదం, ఉగ్రవాదం, సంఘ విద్రోహ కార్యకలాపాలు, మతతత్వ ఆందోళనలు, వైట్ కాలర్ నేరాలు, మాదకద్రవ్యాలు, సైబర్ నేరాలు, కల్తీ ఆహారాలు, గుట్కాలు, మట్కాలు, ఇతర అసాంఘిక కార్యకలాపాలు రాష్ట్రంలో పెరగనివ్వకుండా అహర్నిశలు శ్రమిస్తూ తెలంగాణ పోలీసులు దేశానికే ఆదర్శంగా నిలిచారు.



# కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధిచెప్పాలి

150కిపైగా నామినేషన్లు దాఖలవగా.. అభ్యర్థుల సంఖ్య 100 మార్క్‌ని దాటింది. మూడు గంటల తర్వాత గేటు లోపల ఉన్న వారికి మాత్రమే అధికారులు నామినేషన్లు వేసేందుకు అవకాశం కల్పించారు. ప్రధాన పార్టీలతో పాటు స్వతంత్ర అభ్యర్థులు భారీగా నామినేషన్స్ వేశారు. ఆర్ఆర్ఆర్ బాధిత రైతులు, ఓయూ నిరుద్యోగ వికాస నాయకులు నామినేషన్లు దాఖలు చేశారు.

-2లో

రానున్న రోజుల్లో రాష్ట్రాన్ని మార్పు వైపు తీసుకెళ్లే పాలన కోసం జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ఎంతో కీలకమని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు అన్నారు. దీపక్‌రెడ్డి విజయం తథ్యమని ధీమా వ్యక్తంచేశారు. దీపక్‌రెడ్డి నామినేషన్ సందర్భంగా జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీలు ఈటల రాజేందర్, కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, రఘునందన్‌రావు, భాజపా శాసనసభాపక్షనేత మహేశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్యే పాయల్ శంకర్, ఎమ్మెల్సీలు ఏవీఎన్ రెడ్డి, కొమరయ్య, నాయకులు చింతల రామచంద్రారెడ్డి, గౌతంరావు తదితరులు పాల్గొన్నారు.



-2లో

## పార్టీ ఫిరాయించి వచ్చినోడికి పార్టీలో ప్రాధాన్యత ఇస్తారా

మాజీ మంత్రి జీవన్ రెడ్డి మరోమారు ఆగ్రహం



-2లో

## కుటుంబ పార్టీలను ఓడించాలి

బిజెపి అభ్యర్థి నామినేషన్ ర్యాలీలో కిషన్ రెడ్డి



-2లో

## గత్యంతరం లేని పరిస్థితుల్లో కాల్పులు

రియాజ్ మృతిపై సిపి సాయిచైతన్య



-2లో

## వేడెక్కిన జూబ్లీహిల్స్ ప్రచారం

దీపక్ రెడ్డికి మద్దతుగా కేంద్రమంత్రుల ప్రచారం

జూబ్లీహిల్స్ కిషన్ రెడ్డి అడ్డా అన్న బండి సంజయ్



-2లో

## ప్రమోద్ కుటంబానికి అండగా ఉంటాం

బాధిత కుటుంబానికి డిజిపి పరామర్శ

అంకితభావంతో పనిచేసే పోలీసును కోల్పోయాం

రియాజ్ ఎన్‌కౌంటర్‌పై విచారణ

ఆస్పత్రిలో గాయపడ్డ ఆసిఫ్‌కు పరామర్శ



# ప్రజారోగ్యం విస్మరించి.. బస్తీదవాఖానలపై నిర్లక్ష్యం

బిల్లుల కోసం సచివాలయం ముందు ధర్నాలు

ధర్నా చౌక్‌గా మారిన సచివాలయం

చిన్నకంట్రాక్టర్లకు చెల్లింపుల్లో నిర్లక్ష్యం

మండిపడ్డ మాజీమంత్రి హరీష్ రావు

బిల్లులు చెల్లించాలంటూ ప్రభుత్వ అద్దె వాహన యజమానులు సచివాలయం ఎదుట ఆందోళన చేసిన దుస్థితి నెలకొందని మండిపడ్డారు.

ప్రభుత్వం ఆరోగ్య శ్రీ బకాయిలు ఇవ్వడం లేదని చెప్పారు. గ్రీన్ చానల్ మాటలకే పరిమితమయిందని విమర్శించారు. ఈహెచ్ఎస్ కింద బకాయిలు విడుదల చేయడం లేదని మండిపడ్డారు. బిల్లులను పెండింగ్ పెట్టడంతో ఆరోగ్య శ్రీ సేవలు నిలిచిపోయే పరిస్థితి వచ్చిందన్నారు. బస్తీ ప్రజలకు తమ గడప దగ్గరే వైద్యం అందించాలనే ఉద్దేశంతో.. నాడు కేసీఆర్ గారు రాష్ట్రం మొత్తంలో 450 బస్తీ దవాఖానాలను ఏర్పాటు చేశారు. వాటిలో 110 రకాల మందులను, 134 రకాల టెస్టులను ఉచితంగా చేసేవారు. కానీ 22 నెలల కాంగ్రెస్ పాలనలో బస్తీ దవాఖానాలకే సుస్తీ పట్టుకున్నది.

కాంగ్రెస్ పాలనలో బస్తీ దవాఖానలకు సుస్తీ
మాజీ మంత్రి హరీష్ రావు

**శేరిలింగంపల్లి ,21 అక్టోబర్ , మన సాక్షి:**

శేరిలింగంపల్లిలో బస్తీ దవాఖాన ను మాజీ మంత్రి హరీష్ రావు సందర్శించారు. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ కేసీఆర్ పాలనలో బస్తీ దవాఖానలు అద్భుతంగా పనిచేశాయి. బస్తీ ప్రజలకు ఇబ్బంది కలగవద్దు. తమ గడప దగ్గరనే, తమ వాకిట్లోనే వైద్యం అందించాలని ఉద్దేశంతో దేశంలోనే మొట్టమొదటిసారిగా బస్తీ దవాఖానలను కేసీఆర్ ప్రారంభించారు. రాష్ట్రవ్యాప్తంగా 450 బస్తీ దవాఖానలు ఏర్పాటు చేస్తే హైదరాబాదులో 350 బస్తీ దవాఖానలు ఏర్పాటు చేశాం. బీఆర్ఎస్ హయాంలో 110 రకాల మందులు ఉచితంగా అందించే వాళ్ళం. 130 రకాల పరీక్షలను ఉచితంగా చేసి పేషంట్ల ఫోన్లకే రిపోర్టులు పంపించే వాళ్ళం. కాంగ్రెస్ పాలనలో బస్తీ దవాఖానలకు సుస్తీ పట్టింది. ఆరు నెలల నుండి జీతం రావడం లేదు. బస్తీ దవాఖానలో పనిచేసే సిబ్బందికి ఆరు నెలల నుంచి జీతాలు రాకపోతే వారు పని ఎలా చేస్తారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం చెప్పేదొకటి చేసేదొకటి. చెప్పడమేమో ఒకటో తారీకు అందరికీ జీతాలు ఇస్తామని చెప్తున్నా.. కాంగ్రెస్ ప్రభుత్వం బస్తీ దవాఖానాలో పనిచేస్తున్న సిబ్బందికి ఆరు నెలల నుంచి జీతం లేదు. కేవలం 60, 70 రకాల మందులు మాత్రమే అందుబాటులో ఉన్నాయి.. 40 రకాల మందులు సప్లై లేదు.

పేషెంట్లను మాట్లాడితే కొన్ని మందులు ఇస్తున్నారు.. కొన్ని మందులు బయట కొనుక్కోవాలని చెప్తున్నారు అని అంటున్నారు. టెస్టులలో బీ12 డి3 టెస్టులకు రీ ఏజెంట్లు సప్లై లేకపోవడం వల్ల అన్ని రకాల టెస్టులు జరగడం లేదు. బస్తీ దవాఖనలో మందులు సరఫరా చేసే తెలివి ప్రభుత్వానికి లేదు. ప్రభుత్వ సిబ్బందికి జీతాలు వస్తున్నాయా లేదా అనే రివ్యూ చేసే తెలివి కూడా రేవంత్ రెడ్డికి లేదని హరీష్ రావు విమర్శించారు. ముఖ్యమంత్రి సొంత నియోజకవర్గంలో 108 సర్వీస్ సకాలంలో రాకపోవడం వల్ల, వైద్యం అందకపోవడం వల్ల మనిషి ప్రాణం పోయింది.

హాస్పిటల్లో కేసీఆర్ కిట్టు ఇవ్వకపోవడం వల్ల 20% డెలివరీలు ప్రైవేటు ఆసుపత్రికి బదిలీ అయ్యాయి. కేసీఆర్

మీద కోపంతో పథకాలను బంద్ చేస్తే పేద ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ఎంతసేపు మద్యం దుకాణాలు పెంచుదామా, సారా ఎట్లా అమ్ముదామా, పైసలు ఎట్ల సంపాదిద్దామా, అని తప్ప వేరే ఆలోచన రేవంత్ రెడ్డికి లేదు. వైన్ షాపుల టెండర్లకు రెండు లక్షల నుండి మూడు లక్షలకు పెంచి అడ్డగోలుగా డబ్బు సంపాదించాలని రేవంత్ రెడ్డి చూస్తున్నారన్నారు.





## ప్రజారోగ్యాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం గాలికొదిలేసింది

గెలిచిన వారు ఏ పార్టీలో ఉన్నారో ?

దానం నాగేందర్ స్టార్ కాంపెయినర్ ఎలా


ఖైరతాబాద్ బస్తీ దవాఖానలను పరిశీలించిన కెటిఆర్

ప్రభుత్వ వైద్యానికి సుస్తీ పట్టిందని విమర్శ

-2లో

దానం నాగేందర్ ఏ పార్టీలో గెలిచారు, ఏ పార్టీకి ప్రచారం చేస్తున్నాడని నిలదీశారు. ఏఐసీసీ అంటే.. ఆల్ ఇండియా కరప్షన్ కమిటీ అని ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ పార్టీలో గెలిచిన వాళ్లను తీసుకుని, వాళ్ల పార్టీ క్యాంపెయినర్ల జాబితాలో పెట్టారని మండిపడ్డారు.

## వేడెక్కిన జూబ్లీహిల్స్ ప్రచారం



హైదరాబాద్: జూబ్లిహిల్స్ ఉప ఎన్నికల ప్రచారం వేడెక్కింది. బీజేపీ అభ్యర్థి దీపక్ రెడ్డి నామినేషన్ కార్యక్రమం సందర్భంగా ఏర్పాటు చేసిన భారీ ర్యాలీ సభలో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ తీవ్రస్థాయిలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలను విమర్శించారు. బండి సంజయ్ మాట్లాడుతూ.. ఏయ్ బిడ్డా? జూబ్లిహిల్స్ కిషన్ రెడ్డి అడ్డా అంటూ ప్రారంభించిన ఆయన.. కిషన్ రెడ్డి నాయకత్వంలో బీజేపీని గెలిపించాలని ప్రజలను కోరారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు దొందూ దొందే అని ఆయన విమర్శించారు. ఈ రెండు పార్టీలు కలిసి ప్రజలను దోచుకుంటున్నాయని ఆయన ఆరోపించారు.. ఈ రెండు పార్టీల పాలనలో జూబ్లిహిల్స్ ప్రజలకు ఒరిగిందేమిటి? అని ఆయన ప్రశ్నించారు. బీజేపీ కార్యకర్తలపై దాడులు జరిగినా పోలీసులు పట్టించుకోవడం లేదని, అయితే హరీష్ రావు చెప్పగానే ఎన్‌కౌంటర్లు జరుగుతున్నాయన్నారు. అసదుద్దీన్ ఓవైసీ కాంగ్రెస్‌కు మద్దతిస్తే, ఆయన తమ్ముడు బీఆర్ఎస్‌కు వత్తాసు పలుకుతున్నారని, బీజేపీని ఓడించడమే మజ్లిస్ పార్టీ ప్రధాన లక్ష్యమని సంజయ్ వ్యాఖ్యానించారు. జూబ్లిహిల్స్‌లో ఎంఐఎం ఎందుకు పోటీ చేయడం లేదు? ఈ రెండు పార్టీలతో చేసుకున్న బేరసారాలే నిదర్శనం అని ఆయన అన్నారు. బీజేపీ గెలిస్తేనే కేంద్ర నిధులతో జూబ్లిహిల్స్ అభివృద్ధి సాధ్యమని చెప్పారు. కిషన్ రెడ్డి మరిన్ని నిధులు తెచ్చి హైదరాబాద్‌ను అభివృద్ధి చేస్తారు. కానీ కాంగ్రెస్ గెలిస్తే బంజారాహిల్స్ పెద్దమ్మతల్లి స్థలాన్ని మజ్లిస్‌కు ధారాదత్తం చేసేలా ఒప్పందాలు
కుదుర్చుకుంటారని సంజయ్ ఎద్దేవా చేశారు. కాంగ్రెస్‌పై కోపంతో బీఆర్ఎస్‌కు ఓటేయడం అంటే రెండు పార్టీలకీ బలమిచ్చినట్లేనని అన్నారు. బీజేపీని గెలిపించండి? ఆ రెండు పార్టీలకు బుద్ధి చెప్పండని బండి సంజయ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి, బీజేపీ చీఫ్ రామచందర్ రావు, గౌతమ్ రావు, పాయల్ శంకర్ తదితర నేతలు హాజరయ్యారు.

# ప్రమోద్ కుటుంబానికి అండగా ఉంటాం



నిజామాబాద్: ఇటీవల విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన సీసీఎస్ కానిస్టేబుల్ ప్రమోద్ కుమార్ కుటుంబానికి అండగా ఉంటామని డీజీపీ శివధర్‌రెడ్డి తెలిపారు. నిజామాబాద్‌లోని కానిస్టేబుల్ ఇంటికి వచ్చిన డీజీపీ, ఐజీ చంద్రశేఖర్‌రెడ్డి పలువురు ఉన్నతాధికారులు.. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం మీడియా సమావేశంలో డీజీపీ మాట్లాడారు. విధి నిర్వహణలో అంకిత భావంతో పనిచేసే ఒక మంచి కానిస్టేబుల్‌ను కోల్పోయామన్నారు. ఇది పోలీస్ శాఖను తీవ్రకలవరానికి గురి చేసిందన్నారు. రియాజ్ ఎన్‌కౌంటర్ ఘటనపై విచారణ జరుగుతోంది. విచారణ జరుగుతున్నప్పుడు కేసు గురించి మాట్లాడితే దర్యాప్తు అధికారిని ప్రభావితం చేసినట్లు అవుతుంది. ప్రమోద్ కుటుంబానికి రూ.కోటి పరిహారం, సెప్టెంబరు నెల వేతనం ఎంత తీసుకున్నారో ఆ మొత్తాన్ని పదవీ విరమణ తేదీ వరకు ప్రతినెలా ఆయన కుటుంబానికి అందించాలని, 300 గజాల ఇంటి స్థలం, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం, పోలీసు భద్రత, వెల్ఫేర్ బోర్డుల నుంచి రూ.24 లక్షల పరిహారం, పిల్లల చదువు బాధ్యతను ప్రభుత్వం తీసుకుంటుందని సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారని గుర్తు చేశారు. నిజామాబాద్‌లో ఇటీవల చోటుచేసుకున్న సీసీఎస్ కానిస్టేబుల్ ప్రమోద్ హత్య కేసు రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. ఆ హత్య కేసులో ప్రధాన నిందితుడు రౌడీషీటర్ రియాజ్ ఎన్‌కౌంటర్‌లో మృతి చెందగా, అతన్ని పట్టుకునే క్రమంలో మరొక యువకుడు ఆసిఫ్ తీవ్రంగా గాయపడ్డాడు. ప్రస్తుతం ఆసిఫ్ ఆరోగ్య పరిస్థితి స్థిరంగా ఉండగా, ఆయన సాహసాన్ని ప్రశంసిస్తూ రాష్ట్ర డీజీపీ శివధర్‌రెడ్డి, హైదరాబాద్
పోలీస్ కమిషనర్ సజ్జనార్ మంగళవారం నాంపల్లిలోని మల్లారెడ్డి ఆసుపత్రిలో ఆయనను పరామర్శించారు.
ఆసుపత్రిలో ఆసిఫ్‌ను కలసిన డీజీపీ శివధర్‌రెడ్డి ఆయన ఆరోగ్య పరిస్థితిని వైద్యుల నుండి ఆరా తీశారు. డాక్టర్లు వివరించిన ప్రకారం ఆసిఫ్‌పై సర్జరీ పూర్తయిందని, ప్రస్తుతం ఆయన చేతి నరాలను సవ్యంగా కలిపి సాధారణ స్థితికి తీసుకురావడానికి చికిత్స కొనసాగుతున్నదని తెలిపారు. ఆసిఫ్ పరిస్థితి స్థిరంగా ఉందని డీజీపీ వెల్లడించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన డీజీపీ శివధర్‌రెడ్డి, ఆసిఫ్ చాలా ధైర్యంగా, నిజమైన పోలీసు స్ఫూర్తితో వ్యవహరించాడు. నిందితుడిని పట్టుకునే ప్రయత్నంలో ఆయన చూపిన సాహసం ప్రశంసనీయం. ఆయన వైద్య ఖర్చులన్నీ ప్రభుత్వమే భరిస్తుంది. అంతేకాదు, ఆసిఫ్ ధైర్యాన్ని కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి గ్యాలంట్రీ మెడల్ కోసం సిఫార్సు చేస్తామని తెలిపారు. నిందితుడు రియాజ్ చేసిన దాడిలో ఆసిఫ్ రెండు చేతులకు లోతైన కత్తిగాట్లు అయ్యాయి. చేతి నరాలు కోసుకు పోవడంతో తీవ్ర రక్తస్రావం జరిగింది. మొదట స్థానికంగా ప్రాథమిక చికిత్స అందించిన అనంతరం ఆయనను హుటాహుటిన హైదరాబాద్‌కు తరలించారు. ప్రస్తుతం మల్లారెడ్డి ఆసుపత్రిలో మెరుగైన వైద్యం అందిస్తున్నారు. డాక్టర్లు ఆసిఫ్‌పై సర్జరీ విజయవంతంగా పూర్తయిందని, కొద్ది వారాల్లో ఆయన కోలుకుంటారని తెలిపారు. గత వారం జరిగిన ఈ ఘటనలో రౌడీషీటర్ రియాజ్‌ను నిజామాబాద్ పోలీసులు అక్టోబర్ 17న అదుపులోకి తీసుకునే ప్రయత్నం చేశారు. అయితే ఆ సమయంలో అతను సీసీఎస్ కానిస్టేబుల్ ప్రమోద్‌పై కత్తితో దాడి చేసి అక్కడి నుంచి పారిపోయాడు. తీవ్ర గాయాల కారణంగా కానిస్టేబుల్ ప్రమోద్ ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనను తీవ్రంగా పరిగణించిన రాష్ట్ర పోలీస్ శాఖ, నిందితుడిని పట్టుకునేందుకు పెద్ద ఎత్తున దాడులు చేపట్టింది. చివరికి రియాజ్‌ను పట్టుకునే క్రమంలో ఆసిఫ్ ధైర్యంగా ఎదుర్కొని తీవ్రంగా గాయపడ్డాడు. అనంతరం రియాజ్‌ను పట్టుకొని ఆసుపత్రికి తరలించారు. అయితే ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సమయంలో రియాజ్ మరోసారి పోలీసులు పై దాడికి పాల్పడి ఆయుధాలు లాక్కునేందుకు యత్నించాడు. ఆత్మరక్షణార్థం పోలీసులు జరిపిన కాల్పుల్లో రియాజ్ అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ ఘటన తర్వాత పోలీస్ శాఖలో ఆసిఫ్ సాహసానికి అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. ఒక సాధారణ వ్యక్తి అయినా పోలీసుల మాదిరిగా ప్రమాదంలో పాల్గొని నిందితుడిని పట్టుకునేందుకు సాహసం చేసినందుకు ఆయనను రాష్ట్రవ్యాప్తంగా ప్రశంసిస్తున్నారు. డీజీపీ శివధర్‌రెడ్డి పేర్కొన్నట్లుగా, ఆసిఫ్ సాహసాన్ని గుర్తించి గ్యాలంట్రీ అవార్డుకు సిఫార్సు చేయడం ద్వారా ఆయనకు తగిన గౌరవం అందించనున్నట్లు తెలుస్తోంది. మావోయిస్టులు లొంగిపోవాలని ఇప్పటికే సీఎం సూచించారు. తెలంగాణ నుంచి ఇంకా దాదాపు 65 మంది మావోయిస్టులు యాక్టివ్‌గా ఉన్నారు. వారిపై ఉన్న కేసుల విషయంలో సానుభూతితోనే వ్యవహరిస్తాం, ఎలాంటి వేధింపులు ఉండవని డీజీపీ తెలిపారు.



## ప్రజారోగ్యాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం గాలికొదిలేసింది: కేటీఆర్

**హైదరాబాద్:** పార్టీ మారిన ఎమ్మెల్యేలు ఏ పార్టీలో ఉన్నారో చెప్పుకోలేక పోతున్నారని.. వాళ్ళకి సిగ్గనిపించడం లేదా అని ప్రశ్నించారు. స్పీకర్ దగ్గర తాము పార్టీ మారలేదని అబద్దాలు చెబుతున్నారని ధ్వజమెత్తారు. దానం నాగేందర్ పేరు కాంగ్రెస్ పార్టీ క్యాంపెయినర్ల లిస్టులో ఎందుకు వచ్చిందని ప్రశ్నించారు. దానం నాగేందర్ ఏ పార్టీలో గెలిచారు, ఏ పార్టీకి ప్రచారం చేస్తున్నాడని నిలదీశారు. ఏఐసీసీ అంటే.. ఆల్ ఇండియా కరప్షన్ కమిటీ అని ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ పార్టీలో గెలిచిన వాళ్లను తీసుకుని, వాళ్ల పార్టీ క్యాంపెయినర్ల జాబితాలో పెట్టారని మండిపడ్డారు. రేవంత్ సర్కార్ హైదరాబాద్‌ను గాలికొదిలేసిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. బస్తీ దవాఖానలు ప్రభుత్వం పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. హైదరాబాద్‌ను రేవంత్ గాలికి వదిలేశారని చెప్పారు. ప్రజల ఆరోగ్యం మీద ప్రభుత్వం దృష్టి పెట్టాలని డిమాండ్ చేశారు. పార్టీ నాయకులతో కలిసి ఖైరతాబాద్ లోని ఇబ్రహీంనగర్ బస్తీ దవాఖాన, అంగన్‌వాడీ కేంద్రాని సందర్శించారు. ఈ సందర్భంగా బస్తీ దవాఖానలో సదుపాయాలను పరిశీలించారు. మందులు, పరికరాల పని తీరు, దవాఖానలో అందుతున్న వైద్య సేవల వివరాలను డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. కేసీఆర్ ప్రభుత్వం హైదరాబాద్ నలువైపులా నాలుగు టిమ్స్ దవాఖానలను ప్రారంభించిందని చెప్పారు. 90 శాతం పనులు బీఆర్ఎస్ హయాంలోనే పూర్తయ్యాయని తెలిపారు. మిగిలిన 10 శాతం పనులు చేయడానికి ఈ ప్రభుత్వానికి చేతకావడం లేదని మండిపడ్డారు. బస్తీ దవాఖానలను రేవంత్ ప్రభుత్వం
పట్టించుకోవడం లేదని విమర్శించారు.
ఈ సందర్భంగా తమకు 4 నెలలుగా జీతాలు రావడం లేదని, జీతాల విషయంలో ప్రభుత్వం ఇబ్బందులు పెడుతుందని మహిళా డాక్టర్ తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రంలో సమస్యలపై ఆరా తీశారు. చిన్నారులకు చా÷–లకెట్లు పంపిణీ చేశారు.

# పార్టీ ఫిరాయించి వచ్చినోడికి పార్టీలో ప్రాధాన్యత ఇస్తారా

జగిత్యాల: పార్టీ ఫిరాయించి వచ్చినోడికి పార్టీలో ప్రాధాన్యత ఇస్తారా..? అంటూ కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ మంత్రి జీవన్ రెడ్డి మరోమారు ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్టీ ఫిరాయించినోడికి ఇప్పటికీ సభ్యత్వం లేదంటూ పరోక్షంగా జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌పై మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతం ఏంటో అర్థం కావడం లేదు.. పార్టీ ఫిరాయించినోడు చెప్తేనే పనులు చేస్తున్నారని జీవన్ రెడ్డి అన్నారు. మొదటి నుంచి ఉన్న వారిని పట్టించుకోరా..? ఆవేదన చెందారు.మంత్రులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, శ్రీధర్ బాబు తన మానసిక క్షోభకు కారణమని జీవన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక నన్ను మేకలా బలిచ్చారని వ్యాఖ్యానించారు. తనకు ఏ పదవులు అవసరం లేదని.. ఇకనుంచి కార్యకర్తలను కాపాడుకోవడమే తన పని అని అన్నారు. మొదటి నుంచి కాంగ్రెస్?లో ఉన్న వారిని పట్టించుకోరా అని ప్రశ్నించారు. పార్టీలోకి కొత్తగా వచ్చిన వారికి ప్రయారిటీ ఇస్తూ, మొదటి నుంచి ఉన్న వారిని నిర్లక్ష్యం చేస్తున్నారని మండిపడ్డారు. ఈ విషయంపై మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కు నేరుగా ఫిర్యాదు చేయడం రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్?గా మారింది.

సంజయ్?కి.. పదేళ్లు దోచుకున్న అనుభవం ఉందని ఆయన మాటలే వింటారా..?' అంటూ్గ÷ర్ అయ్యారు. తాము వలసదారులం కాదంటూ తాజాగా పార్టీలోకి చేరి పదవులనుభవిస్తున్న వారిపై మాజీ మంత్రి జీవన్ రెడ్డి చురకలు అంటించారు. మంత్రి శ్రీధర్‌బాబు, అడ్లూరి అడ్డుకోకపోతే ఆ రోజే కథ వేరుండేదంటూ అసహనం వ్యక్తం చేశారు. కాంగ్రెస్‌లో మేం కౌలుదారులం కాదు.. పట్టాదారులమంటూ వ్యాఖ్యానించారు.


నాలుగు దశాబ్దాలుగా కాంగ్రెస్ జెండా కింద పోరాడుతున్నానని మాజీ మంత్రి జీవన్ రెడ్డి అన్నారు. పార్టీలో నిజమైన కార్యకర్తలను పక్కనపెట్టి బీఆర్ఎస్ నాయకులకు బీర్పూర్ శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవస్థానం కమిటీల్లో పదవులు ఇస్తున్నారని విమర్శించారు. పెంబట్ల దేవాలయం తప్ప, మిగతా అన్ని కమిటీలు బీఆర్ఎస్ నేతల చేతుల్లోకి వెళ్లాయని ఆవేదన వ్యక్తం చేశారు.

## కుటుంబ పార్టీలను ఓడించాలి

హైదరాబాద్: జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కుటుంబ పార్టీలకు ప్రజలకు బుద్ధిచెప్పాలని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి కోరారు. భారత రాష్ట్ర సమితి, కాంగ్రెస్, మజ్లిస్ పార్టీలు ఒక్కటై రాజకీయాలు చేస్తున్నాయన్నారు. భాజపా అభ్యర్థి లంకల దీపక్‌రెడ్డి నామినేషన్ ర్యాలీలో కేంద్రమంత్రి బండి సంజయ్, పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు, ఎంపీలు ఈటల రాజేందర్, రఘునందన్‌రావుతో కలిసి కిషన్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడారు.మజ్లిస్ పార్టీ దోపిడీ, దౌర్జన్యాల కారణంగా నగరంలో ఎలాంటి పరిస్థితి ఉందో అందరికీ తెలుసు. ఏ పార్టీ అధికారంలో ఉంటే వారి పక్కన మజ్లిస్ చేరి ప్రజలపై పెత్తనం చేస్తోంది. అందుకే ఆ మూడు పార్టీలకు ప్రజలకు బుద్ధి చెప్పాల్సిన అవసరముంది. భాజపా అభ్యర్థి దీపక్‌రెడ్డిని గెలిపించాలని కిషన్‌రెడ్డి కోరారు. జూబ్లీహిల్స్ అంటే ఎంతో అభివృద్ధి చెందిన, ధనవంతులు ఉండే ప్రాంతం అనుకుంటాం. రోడ్లు బాగుంటాయని భావిస్తాం. కానీ.. ఎక్కడ చూసినా చెత్త, మురుగునీరు ఉంటోంది. సరైన రోడ్లు, వీధి లైట్లు ఉండవు. హైదరాబాద్‌ను లండన్, వాషింగ్టన్, సింగపూర్ చేస్తానని చెప్పిన వ్యక్తి ఇప్పుడు ఫాంహౌస్‌లో ఉన్నారు. ఇక్కడి ప్రజలకు మాత్రం డ్రైనేజీ సమస్యలు, ఇతర ఇబ్బందులు మిగిలాయి. జాబ్ క్యాలెండర్ ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. ఉద్యోగాలు ఎక్కడ? కాంగ్రెస్ అభ్యర్థిని మజ్లిస్ కార్యాలయం దారుస్సలాంలో నిర్ణయించారు. కాంగ్రెస్ అభ్యర్థి మజ్లిస్ నేతల ఆశీస్సులు తీసుకున్నారు.

# లక్ష్మీ నాయుడి హత్య బాధాకరం


అమరావతి:కందుకూరులో లక్ష్మీ నాయుడి హత్య బాధాకరం అని హోంమంత్రి వంగలపూడి అనిత పేర్కొన్నారు. సీఎం చంద్రబాబు ఆదేశాలతో లక్ష్మీ నాయుడు కుటుంబాన్ని పరామర్శించాం అని తెలిపారు. ఆర్థిక లావాదేవీల వల్లే లక్ష్మీ నాయుడి హత్య జరిగిందని, నిందితుడికి బెయిల్ రాకుండా శిక్షపడేలా చేస్తాం అని చెప్పారు. 'కందుకూరులో లక్ష్మీ నాయుడు హత్య బాధాకరం. సీఎం చంద్రబాబు ఆదేశాలతో మంత్రి నారాయణతో కలిసి తిరుమలశెట్టి లక్ష్మీ నాయుడు కుటుంబాన్ని పరామర్శించాము. స్థానిక ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు కూడా ఉన్నారు. కుటుంబ నేపథ్యం అంతా చూశాం. హత్య కేవలం ఆర్థిక లావాదేవీల కారణంగానే జరిగింది. మంచి స్నేహితులుగా ఉండి వ్యాపారం చేసుకున్నారు. చిన్న ఆర్థిక లావాదేవీలతో వీరి మధ్య విభేదాలు వచ్చాయి. విభేదాలు హత్యకు దారి తీసింది. కార్ దాడితో ఇంత





దారుణంగా హత్య చేసే పరిస్థితి రాకూడదు. నిందితుడికి శిక్ష పడాలని లక్ష్మీ నాయుడు భార్య కోరారు. నిందితుడికి బెయిల్ రాకుండా శిక్ష పడేలా చూస్తాం. హత్య కేసు విచారణ వేగంగా జరిగేలా ఫాస్ట్ ట్రాక్ కోర్టుకు అప్పగించాం' అని హోంమంత్రి తెలిపారు. డిప్యూటీ సీఎంగా పవన్ కళ్యాణ్ గారు డీజీపీని నివేదిక అడగడంలో ఎలాంటి తప్పులేదు అని, తనకు వచ్చిన సమాచారాన్ని పవన్ వెల్లడించడంలో తప్పేముందని హోంమంత్రి అనిత ప్రశ్నించారు. డిప్యూటీ సీఎంగా పవన్ కల్యాణ్ గారు
డిఎస్పీపై నివేదిక కోరవచ్చు, అందులో తప్పేంటి. భీమవరం డిఎస్పీ వ్యవహార శైలికి సంబంధించి నివేదిక హోంశాఖ దగ్గర ఉంది. డిప్యూటీ సీఎంగా పవన్.. డీజీపీని నివేదిక అడగడంలో ఎలాంటి తప్పు లేదు. తనకు వచ్చిన సమాచారాన్ని పవన్ వెల్లడించడంలో తప్పేముంది. కూటమి ప్రభుత్వంలో శాఖల మధ్య సమన్వయంతో పనిచేస్తున్నాం. మాకు మాకు ఎలాంటి ఇగోలు లేవు. డీఎస్పీ జయసూర్యకు సంబంధించిన నివేదిక మా వద్ద ఉంది. తగిన చర్యలు తీసుకుంటాం' అని హోంమంత్రి వంగలపూడి అనిత చెప్పారు.

## నేటి నుంచి అయ్యప్ప భక్తులకు మహా అన్నదానం



**మిర్యాలగూడ, అక్టోబర్ 22, మన సాక్షి :**

బి ఎల్ ఆర్ బ్రదర్స్ ఆధ్వర్యంలో ఈనెల 22వ తేదీ నుంచి మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం మిర్యాలగూడలో నిర్వహించనున్నారు.
ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పులిమేడు ఆశ్రమ గురుస్వామి తాజా మాజీ కౌన్సిలర్ దేశిడి శేఖర్ రెడ్డి మాట్లాడుతూ బి ఎల్ ఆర్ బ్రదర్స్ ఆధ్వర్యంలో రేపటి నుండి మండల కాలం వరకు మహా అన్నప్రసాద కార్యక్రమం జరుగుతుందని చెప్పారు. అయ్యప్ప, శివ, ఆంజనేయ, భవాని మాత, ఇతర స్వాములు అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించాలని కోరారు. అదే విధంగా నేడు చాలా గొప్ప పర్వదినమని స్వాతి నక్షత్రం శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణ నక్షత్రమని శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి మాధవి వివాహ వార్షికోత్సవ రోజున అదేవిధంగా కార్తీక మాస ప్రారంభోత్సవం కాబట్టి వారి చేతుల మీదుగా ఈ మండల కాలం మహా అన్నప్రసాద కార్యక్రమం ప్రారంభించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం నిర్విఘ్నంగా జరుగుతుందని మాధవి మాత సాక్షాత్తు అన్నపూర్ణేశ్వరి స్వరూపమని గత కొన్ని సంవత్సరాలుగా మన నియోజకవర్గంలో ఏ గుడి ప్రారంభోత్సవానికైనా, ఏ పుణ్యకార్యాలకైనా వారే అన్న ప్రసాద సమర్పకులుగా ఉండి ప్రతి ఒక్కరికి కడుపునిండా భోజనం దొరికేదాకా లేదనకుండా అందరి కడుపు నింపేటటువంటి మహాతల్లి అన్నారు. అదేవిధంగా శ్రీ శ్రీనివాస కళ్యాణ శుభమస్తు కార్యక్రమం ద్వారా ఎన్నో వేల మంది జంటలకు వివాహ కిట్లను, ముస్లింలకు షాదీ ముబారక్ కిట్లను కుల మతాలకతీతంగా హిందూ ముస్లిం క్రిస్టియన్ ప్రతి ఒక్కరికి వివాహ కిట్లను అందజేసినటువంటి ఘనత వారిదన్నారు. రేపటి నుండి జరగబోయే మహా అన్నప్రసాద కార్యక్రమంలో ప్రతి ఒక్క స్వామి పాల్గొనాలని కోరుకోవడం జరిగిందన్నారు.

ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి అయ్యప్పదేవాలయ కమిటీ చైర్మన్ ముక్కాపాటి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఈ అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ప్రతిరోజు మధ్యాహ్నం 12 గంటలకు ప్రారంభమై రెండు గంటలకు ముగుస్తుందని ప్రతి ఒక్క స్వామి సకాలంలో విచ్చేసి స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించాలని స్వాములందరూ మాకు సహకరించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో సంఘసంస్కర్త గుడిపాటి నవీన్, 25 వ వార్డు ఇన్చార్జ్ గోదాల జానకి రామ్ రెడ్డి, నాయుడు గురుస్వామి, గురువారెడ్డి గురుస్వామి, బాలు నాయక్ గురు స్వామి తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ అంటేనే సమాజానికి ఒక నమ్మకం, భరోసా

హైదరాబాద్: పోలీస్ అంటేనే సమాజానికి ఒక నమ్మకం, భరోసా అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. విధి నిర్వహణలో ఒక్కోసారి ప్రాణాలను సైతం పణంగా పెట్టాల్సి వచ్చినా పోలీస్ వెనుకడుగు వేయదని చెప్పారు. ఒకవైపు నెత్తురు చిందుతున్నా... మన రక్షణ కోసం ప్రాణాలు అర్పించిన వీరులు ఎందరో ఉన్నారని గుర్తు చేశారు. హైదరాబాద్ గోషామహల్‌లో పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన పోలీస్ ఫ్లాగ్ డే పరేడ్ కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన నూతన పోలీస్ అమరవీరుల స్మారక స్థూపాన్ని ఆవిష్కరించారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీస్ అమరవీరులకు సీఎం నివాళులు అర్పించారు. విధి నిర్వహణలో దేశం కోసం ప్రాణాలు అర్పించిన ఎందరో పోలీసు అమర వీరులను స్మరించుకోవడం మనందరి కర్తవ్యమని సీఎం వ్యాఖ్యానించారు. ఆ బాధ్యతతోనే దేశవ్యాప్తంగా ప్రతీ సంవత్సరం 'అక్టోబరు 21'న 'పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం'గా ఘనంగా నిర్వహించు కుంటున్నామని చెప్పారు. ఈ సందర్భంగా విధి నిర్వహణలో వీరమరణం పొందిన పోలీసు అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటిస్తున్నట్లు పేర్కొన్నారు. శాంతి భద్రతలను కాపాడటంలో పోలీసులు ప్రాణాలను సైతం పణంగా పెడుతున్నారని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు.విధి నిర్వహణలో వీర మరణం పొందిన పోలీసులకు శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా 'అమరులు వారు' పుస్తకాన్ని సీఎం ఆవిష్కరించి.. తొలి ప్రతిని డీజీపీ శివధర్‌కు అందించారు. అమరులైన పోలీసు కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుంది. ఇటీవల చనిపోయిన ప్రమోద్ కుటుంబానికి అన్ని విధాలుగా సాయం చేస్తాం. పోలీసు అమరవీరుల కుటుంబాలకు ఇంటిస్థలం కేటాయిస్తున్నాం. పలు విభాగాల్లో మన పోలీసులు దేశంలోనే అగ్రస్థానంలో ఉన్నారు. అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా పోలీసులు అడ్డుకుంటున్నారు. డ్రగ్స్ మహమ్మారిపై పోరాడేందుకు ఈగల్ పేరుతో బృందాలను నియమించాం. ఇటీవల అనేక మంది మావోయిస్టులు పోలీసుల ఎదుట లొంగిపోయారు. జనజీవన స్రవంతిలో కలవాలని మిగతా మావోయిస్టులనూ కోరుతున్నానని సీఎం తెలిపారు. ఈ సంవత్సరం దేశవ్యాప్తంగా 191 మంది పోలీస్ సిబ్బంది, తెలంగాణ రాష్ట్రంలో ఆరుగురు పోలీసులు విధి నిర్వహణలో ప్రాణాలను అర్పించారని గుర్తు చేశారు.గ్రేహౌండ్స్ కమాండోలు.. టి. సందీప్, వి.శ్రీధర్, ఎన్. పవన్ కళ్యాణ్‌లు సంఘవిద్రోహ శక్తులతో పోరాడుతూ వీరమరణం పొందారని చెప్పారు. అసిస్టెంట్ కమాండెంట్ బానోతు జవహర్లాల్, నల్గొండ కానిస్టేబుల్ బి.సైదులు విధినిర్వహణలో మరణించారని అన్నారు. మూడు రోజుల కింద నిజామాబాద్‌లో సీసీఎస్ కానిస్టేబుల్ ఎంపల్లి ప్రమోద్ కుమార్ విధి నిర్వహణలో వీర మరణం చెందారని గుర్తుచేశారు.

## కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధిచెప్పాలి

హైదరాబాద్:జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక కోసం భాజపా అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి మంగళవారం నామినేషన్ దాఖలు చేశారు. తొలుత వెంకటగిరిలోని విజయదుర్గ పోచమ్మ ఆలయంలో దీపక్ రెడ్డితో కలిసి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అక్కడి నుంచి భారీ ర్యాలీగా షేక్‌పేట తహశీల్దార్ కార్యాలయానికి వెళ్లి నామినేషన్ వేశారు.
2023 ఎన్నికల్లోనూ దీపక్‌రెడ్డి జూబ్లీహిల్స్ భాజపా అభ్యర్థిగా పోటీ చేశారు. ప్రస్తుతం హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడిగా ఉన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక నామినేషన్లకు చివరి రోజు కావడంతో అతను నామినేషన్ వేశారు.. మంగళవారం సాయంత్రంతో జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ ఉప ఎన్నిక నామినేషన్ల గడువు ముగిసింది. ఉప ఎన్నికల్లో పోటీకి చివరిరోజులు పెద్ద ఎత్తున అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. 150కిపైగా నామినేషన్లు దాఖలవగా.. అభ్యర్థుల సంఖ్య 100 మార్క్‌ని దాటింది. మూడు గంటల తర్వాత గేటు లోపల ఉన్న వారికి మాత్రమే అధికారులు నామినేషన్లు వేసేందుకు అవకాశం కల్పించారు. ప్రధాన పార్టీలతో పాటు స్వతంత్ర అభ్యర్థులు భారీగా నామినేషన్స్ వేశారు. ఆర్ఆర్ఆర్ బాధిత రైతులు, ఓయూ నిరుద్యోగ వికాస నాయకులు నామినేషన్లు దాఖలు చేశారు. నామినేషన్ల చివరిరోజున బీజేపీ తరఫున లంకల దీపక్‌రెడ్డి సైతం ఎన్నికల అధికారులకు నామినేషన్ పత్రాలను అందజేశారు. ఇప్పటికే బీఆర్ఎస్ తరఫున మాగంటి సునీత, కాంగ్రెస్ తరఫున నవీన్ యాదవ్ నామినేషన్లు వేశారు. రేపటి నుంచి నామినేషన్లను రిటర్నింగ్ అధికారి సాయిరాం పరిశీలించనున్నారు. ఇక 24న నామినేషన్ల ఉపసంహరణకు గడువు ఉన్నది. నవంబర్ 11న జూబ్లీహిల్స్ అసెంబ్లీ స్థానానికి ఉప ఎన్నిక జరగనుండగా.. 14న జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ఓట్లను లెక్కించి ఫలితాలను ప్రకటించనున్నారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక.. 150కిపైగా నామినేషన్లు

హైదరాబాద్: జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నికకు సంబంధించి నామినేషన్ల గడువు ముగిసింది. మొత్తం 150కి పైగా నామినేషన్లు దాఖలయ్యాయి. భాజపా అభ్యర్థి లంకల దీపక్‌రెడ్డి మంగళవారం నామినేషన్ దాఖలు చేశారు. ప్రధాన పార్టీలతోపాటు స్వతంత్రులు, రీజనల్ రింగ్ రోడ్డు (ఆర్ఆర్ఆర్) బాధిత రైతులు, ఓయూ, నిరుద్యోగ సంఘాల నాయకులు నామినేషన్లు దాఖలు చేశారు. 3 గంటల తర్వాత నుంచి గేటు లోపల ఉన్నవారికే నామినేషన్ వేసేందుకు అనుతిస్తున్నారు. దాఖలైన నామినేషన్లను రేపటి నుంచి ఆర్వో సాయిరాం పరిశీలించనున్నారు. అక్టోబర్ 24 వరకు నామినేషన్లను ఉపసంహరించుకునేందుకు గడువు ఉంది. నవంబర్ 11న పోలింగ్ నిర్వహించనున్నారు.

## జోగిపేటలో ఘనంగా దీపావళి సంబరాలు

**అందోలు, అక్టోబర్ 21, మనసాక్షి:**



జోగిపేట పట్టణంలో దీపావళి పండగ సంబరాలు సోమవారం ఘనంగా జరుపుకున్నారు. ఇళ్లతో పాటు వ్యాపార, వాణిజ్యసంస్థల్లో కూడా లక్ష్మీదేవి పూజలు నిర్వహించారు. లక్ష్మీదేవి చిత్రపటాలకు, లక్ష్మీదేవి విగ్రహాలకు ప్రత్యేకంగా రంగు రంగుల పూలు, విద్యుత్ లైట్లతో అలంకరించి పూజలు చేసారు. వ్యాపార సంస్థల్లో బ్రాహ్మణులచే పూజలు చేయించారు. అనంతరం ఇళ్లముందు, దుకాణాల ముందు పెద్ద ఎత్తున బాణా సంచాలు కాల్చి సంబరాలు చేసుకున్నారు. చిన్నా, పెద్దా తేడా లేకుండా బాణా సంచాలు కాల్చారు. పట్టణంలో రాత్రి 10 గంటల వరకు బాణా సంచాల చప్పుళ్లతో మారు మ్రోగింది.

# యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాల కోసం కృషి

## మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

**హుజూర్ నగర్, అక్టోబర్ 21, మనసాక్షి :**



యువతకు ఉద్యోగం ఉపాధి అవకాశాలు కల్పించడం కోసం తెలంగాణ ప్రభుత్వం దృఢ సంకల్పంతో ముందుకెళుతుందని రాష్ట్ర నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. హుజూర్నగర్ పట్టణంలో ఈనెల 25న నిర్వహించే జాబ్ మేళా ఏర్పాట్లను మంగళవారం ఆయన పేర్ల్ ఇన్ఫినిటీ ఇంటర్నేషనల్ స్కూల్లో పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఇటీవల గ్రూప్ 1, గ్రూప్ 2 ఉద్యోగాల నియామక పత్రాలు అభ్యర్థులకు అందజేసిందని ఇప్పటికే సుమారుగా 70 వేల ప్రభుత్వ ఉద్యోగాలు నియమించిందని చెప్పారు.అలాగే ప్రైవేటు రంగంలో కూడా భారీ సంఖ్యలో ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తుందని మంత్రి తెలిపారు.

సమాజంలో నిరుద్యోగ సమస్య అతిపెద్ద సవాల్ గా మారిందని తల్లిదండ్రులు కూడబెట్టిన ఆస్తులను అమ్మి తమ పిల్లలు భవిష్యత్తు బాగుండాలని పెద్ద చదువులు చదివిపించిన అనుకున్న రీతిలో వారికి ఉద్యోగాలు రావటం లేదని నాకు కూడా బాధ కల్గిందని అందుకే పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలోని డీట్ (డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజి ఆఫ్ తెలంగాణ ), సింగరేణి కాలరీస్ వారి సహకారంతో హుజూర్నగర్ లో ఈ నెల 25 న దేశంలోనే భారీ జాబ్ మేళాను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు.ఇప్పటికే 205 కంపెనీలు, 9500 మంది అభ్యర్థులు రిజిస్ట్రేషన్ చేసుకున్నాయని తెలిపారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలోని పరిశ్రమలు జాబ్ మేళాకు హాజరవ్వాలని వ్యక్తిగత ఆసక్తితో వారిని ఆహ్వానిస్తున్నామని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు.

జాబ్ మేళా కు వచ్చే అభ్యర్థులకు సౌకర్యార్థం ఉదయం టిఫిన్ మధ్యాహ్నం లాంచ్ సాయంత్రం టిఫిన్ ఏర్పాటు చేస్తున్నామని అలాగే వారికి పార్కింగ్ సమస్య లేకుండా చూస్తున్నామని అన్నారు.వచ్చే అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా రిజిస్ట్రేషన్ కౌంటర్ల వద్ద, కంపెనీ స్టాల్స్ వద్ద,భోజనాలు వద్ద స్థానిక నాయకులతో కమిటీ వేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా చేయాలని మంత్రి తెలిపారు.

జాబ్ మేళాను విజయవంతం చేయుటకు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పేపర్ ప్రకటనలు,పాంప్లెట్లు, బస్సులకి వాల్ పోస్టర్లు అతికించి పెద్ద ఎత్తున ప్రచారం చేస్తున్నామని ఈ అవకాశాన్ని యువత సద్వినియోగం చేసుకొని ఉద్యోగాలు సాధించాలని ఆకాంక్షించారు. ఇక నాలుగు రోజులు మాత్రమే మిగిలి ఉన్నందున నిర్వాహకులు పూర్తిస్థాయిలో శ్రద్ధ పెట్టి ఇంకా ఎక్కువ కంపెనీలను ఆహానించి ఇట్టి జాబ్ మేళాను భారీ స్థాయి లో విజయవంతం చేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ శంకర్ నాయక్, జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, జిల్లా ఎస్పీ నరసింహ,,డీట్ ప్రతినిధి వంశీ, సింగరేణి ప్రతినిధి చందర్,ఆర్డీవోలు శ్రీనివాసులు, సూర్యనారాయణ, జిల్లా అధికారులు, తదితరులు హాజరయ్యారు

## మెగా జాబ్ మేళా ను సద్వినియోగం చేసుకోవాలి



**నడిగూడెం, అక్టోబర్ 21, మన సాక్షి:**

ఈ నెల 25న హుజూర్ నగర్ పట్టణంలో రాష్ట్ర మంత్రివర్యులు ఉత్తంకుమార్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించే మెగా జాబ్ మేళాను నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని తహాసిల్దార్ రామకృష్ణారెడ్డి కోరారు.మంగళవారం నడిగూడెం మండల కేంద్రంలోని గురుకుల పాఠశాల,జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ లు చింతలపాటి వాణి, విజయ నాయక్ లతో కలిసి మెగా జాబ్ మేళా పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుద్యోగులకు ఉద్యోగ కల్పనే ధ్యేయంగా మంత్రి ఉత్తమ్,ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిలు ప్రత్యేక చొరవ తీసుకొని ఈ ప్రాంత నిరుద్యోగుల కొరకు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.జాబ్ మేళా పై మండలములోని ప్రతి గ్రామంలో విస్తృత ప్రచారం చేయాలని జిపిఓ లకు సూచించారు. 150 కంపెనీలు జాబ్ మేళాలో పాల్గొంటున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ గోపాలరావు, పాఠశాల ఉపాధ్యాయులు, కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

## మెడికల్ సీటు సాధించిన సాయిదీపిక కు సన్మానం

**ఆమనగల్లు,అక్టోబర్ 20,మన సాక్షి:**



ఆమనగల్లు పట్టణ కేంద్రానికి చెందిన పెరికేటి సుజాత యాదయ్య దంపతుల కుమార్తె సాయిదీపిక మహబూబ్ నగర్ ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ఎంబీబీఎస్ సీటు సాధించిన సందర్భంగా మంగళవారము ఆమనగల్లు పట్టణ నాయి బ్రాహ్మణ సేవా సంఘం అధ్వర్యంలో ఘన సన్మానించి శాలువాతో సత్కరించి విగ్నేశ్వరుని చిత్ర పటాన్ని బహుకరించారు.ఈ సందర్భంగా నాయి బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కానుగుల దశరథం మాట్లాడుత చిన్నప్పటి నుండి చదువులలో చురుకుగా ఉంటూ అన్ని స్థాయిలలో పరీక్షలల్లో రాణించినందుకు సాయి దీపికా ప్రతిభ ను కనబరిచిన తల్లి తండ్రులు పెరికేటి సుజాత యాదయ్య అభినందించి కులవృత్తిపై ఆధారపడి పిల్లలను చదివించడం ఆదర్శనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కానుగుల దశరథం, ఆమనగల్లు మండల అధ్యక్షుడు కానుగుల గణేష్, పట్టణ అధ్యక్షుడు దేవరకొండ రమేష్, ప్రధాన కార్యదర్శి గుద్దేటి బాలు, దేవరకొండ నాగేష్, పెరికోటి కోటి ఉన్నారు.

## అమరుల త్యాగం వెలకట్టలేనిది



**తూప్రాన్, అక్టోబర్ 21,మనసాక్షి:-**

పోలీసు అమరవీరుల త్యాగం వెలకట్టలేని ది అని తూప్రాన్ డిఎస్పి నరేందర్ గౌడ్ అన్నారు. పోలీసు అమరుల సంస్మరణ దినోత్సవం పురస్కరించుకొని తూప్రాన్ లో పోలీసులు, ప్రజలతో కలిసి ర్యాలీ నిర్వహించారు. అనంతరం మాజీ డిఎస్పి అమరుడు బాలసుబ్రమణ్యం విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భ%శీ%గా తూప్రాన్ డిఎస్పి నరేందర్ గౌడ్ మాట్లాడుతూ దేశ సరిహద్దులు 1959 లో జరిగిన చైనా దళాల్లో తాళాలు కోల్పోయిన 10 మంది అమరవీరుల స్మారకర్థంగా ఈ రోజును జరుపుకోవడం మనందరి బాధ్యత వారి ధైర్య సాహసాలు దేశభక్తి భావితరాలకు ఎంతో ఆదర్శమన్నారు, దేశ వ్యాప్తంగా విధి నిర్వహణలో 191 మంది ప్రాణాలర్పించిన పోలీసు అమరవీరులను స్మరిస్తూ ప్రతి సంవత్సరం అక్టోబర్ 21న పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవంగా పోలీస్ ఫ్లాగ్ డేగా నిర్వహించడం జరుగుతుందని అన్నారు, పోలీస్ అంటేనే ధైర్యానికి చిరునామన్నారు. విధి నిర్వహణలో తమ విలువైన ప్రాణాలను సైతం ప్రజల కోసం త్యాగం చేశారని కొనియాడారు. శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసు ధైర్యసహసాలె ప్రధానమన్నారు.ప్రజలందరూ నిర్భయంగా ఏ విధమైన విఘాతాలు కలగకుండా నివసించడంలో పోలీసుల ప్రధాన పాత్ర ఉందన్నారు. దేశవ్యాప్తంగా సంఘవిద్రోహ శక్తుల కారణంగా విధి నిర్వహణలో ఇప్పటివరకు 191 మంది పోలీసులు జవానులు అధికారులు అమరులు కాగా మెదక్ జిల్లాలో 20 మంది అమరులైనట్లు డి.ఎస్.పి తెలిపారు.వీరమరణం పొందిన వారి ప్రాణత్యాగాలను స్మరిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులకు ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. శాంతిభద్రతల పరిరక్షణ పరంగా జిల్లా పోలీసులు రాష్ట్రంలోనే ఉన్నత స్థానంలో నిలిచినట్లు తెలిపారు. ఎలాంటి విపత్కర పరిస్థితిలలోనైనా పోలీసు శాఖ ఎదురు నిలబడి పోరాడటం చేస్తుందని అలాంటి పోలీసుల సేవలు మనందరి మదిలో చిరస్మరణీయం అన్నారు. శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసుల పాత్ర మరువలేనిది అన్నారు. విధి నిర్వహణలో అమరులైన పోలీసులను స్మరించుకోవడం, వారి కుటుంబ సభ్యులకు స్మరించుకోవడం గర్వించదగ్గ విషయమన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఐ లు సుభాష్ గౌడ్, యాదగిరి, రాజు, సృజన, సబ్ డివిజన్ పోలీస్ సిబ్బంది, పట్టణ వాసులు పాల్గొన్నారు.

## జిల్లా వైద్యాధికారి ఆకస్మిక తనిఖీ




**పెన్ పహాడ్ అక్టోబర్ 21 మన సాక్షి:**

జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్.చంద్రశేఖర్ పెన్ పహాడ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని సింగారెడ్డిపాలెం , అనంతారం ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ లను ఆకస్మికంగా తనిఖీ చేసి అన్నిరికార్డులను పరిశీలించారు. జన ఆరోగ్య సమితి(జాస్) రిజిస్టర్లను,తీర్మానాలను ,బిల్లులను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ రికార్డులకు సంబంధించి %మీన్టూ ,నూచీవీ% మరియు మెడికల్ ఆఫీసర్ ల వివరణలను నమోదు చేసుకున్నారు. రికార్డుల నిర్వహణ పై సలహాలు,సూచనలు ఇచ్చి పాటించ వలసింది గా ఆదేశించారు .ఈ పర్యవేక్షణలో లో వైద్యాధికారి డా.రాజేష్, ఎన్ హెచ్ ఎం డి పి ఓ ఉమామహేశ్వరి, ఎంఎల్ హెచ్పి డా.వాసవి, ఏఎన్ఎం లు జయశ్రీ, దుర్గమ్మ మరియు ఆశలు పాల్గొన్నారు

## ధైర్యంగా ఉండండి...అండగా నిలుస్తాం

### రాష్ట్ర డీ.జీ.పీ బి. శివధర్ రెడ్డి

### కానిస్టేబుల్ ప్రమోద్ కుటుంబీకులను పరామర్శించిన డీ.జీ.పీ



**నిజామాబాద్, అక్టోబర్ 21,మన సాక్షి**

ప్రభుత్వం, పోలీసు శాఖ ఎల్లవేళలా అండగా నిలుస్తుందని, ధైర్యంగా ఉండాలని రాష్ట్ర డీ.జీ.పీ బి.శివధర్ రెడ్డి బాధిత కానిస్టేబుల్ ప్రమోద్ కుమార్ కుటుంబీకులకు భరోసా కల్పించారు. నిజామాబాద్ నగరంలో ఇటీవల రియాజ్ అనే నేరస్థుడిని అరెస్టు చేసి తీసుకువస్తున్న క్రమంలో హత్యకు గురైన సీ.సీ.ఎస్ కానిస్టేబుల్ ప్రమోద్ కుమార్ కుటుంబీకులను డీ.జీ.పీ శివధర్ రెడ్డి మంగళవారం మల్టీ జోన్ ఐ.జీ ఎస్.చంద్రశేఖర్ రెడ్డి, కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి తదితరులతో కలిసి వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక ఆదేశాల మేరకు తాను వచ్చానని వారికి వెల్లడించారు. కానిస్టేబుల్ ప్రమోద్ కుమార్ హత్యకు గురైన సంఘటన దురదృష్టకరమని తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తపర్చారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం రూ. కోటి ఎక్స్ గ్రేషియాతో పాటు 300 గజాల ఇంటి స్థలం, పెన్షన్, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇస్తామని ప్రకటించిందని డీ.జీ.పీ గుర్తు చేశారు. అందరితో కలిసిమెలిసి ఉండే సిన్సియర్ పోలీసు ప్రమోద్ కుమార్ ను కోల్పోవడం బాధ కలిగించిందని, బాధిత కుటుంబానికి ప్రభుత్వ పరంగా, తమ శాఖ తరపున అవసరమైన అన్ని సదుపాయాలు, సహాయ సౌకర్యాలు అందేవిధంగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

అనంతరం కమిషనరేట్ కార్యాలయంలో పోలీసు అమరవీరుల 9 కుటుంబాలకు డీ.జీ.పీ బి.శివధర్ రెడ్డి నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ ఆర్.భూపతిరెడ్డి, కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డిలతో కలిసి ఇళ్ళ పట్టాలను పంపిణీ చేశారు. నిజామాబాద్ జిల్లాలో 1989 నుండి ఇప్పటివరకు 18 మంది పోలీసులు అమరులయ్యారని, వారిలో 9 కుటుంబాలకు ఇందల్వాయి మండలం గన్నారం శివారులో 300 గజాల చొప్పున ఇంటి స్థలాలు అందించడం జరుగుతోందని డీ.జీ.పీ వెల్లడించారు. మిగతా 9 కుటుంబాలు కూడా ముందుకు వస్తే, వారికి సైతం అదే ప్రాంతంలో నివేశన స్థలాలు అందించడం జరుగుతుందని సూచించారు. ఈ మేరకు సంసిద్ధత తెలిపిన కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డికి పోలీసు శాఖ తరపున డీ.జీ.పీ కృతజ్ఞతలు తెలిపారు. సమాజంలో శాంతి భద్రతలను పరిరక్షించే విధుల్లో నిమగ్నమవుతూ ప్రాణాలు త్యాగం చేసిన పోలీసులు, వారి కుటుంబాలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం ఎనలేని ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. ఇందులో భాగంగానే గత ఎంతో కాలం నుండి పెండింగ్ లో ఉంటూ వస్తున్న పోలీసు అమరవీరుల కుటుంబాలకు పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా మంగళవారం గాజులరామారంలో 200 గజాల చొప్పున ఇళ్ళ స్థలాలను పంపిణీ చేసిందని హర్షం వ్యక్తం చేశారు. 2008లో ఆంధ్రా ఒడిశా సరిహద్దు ప్రాంతంలో చోటుచేసుకున్న దుస్సంఘటనలో 33 మంది పోలీసులు అమరులయ్యారని డీ.జీ.పీ గుర్తు చేశారు. ఆ అమరవీరుల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం తాజాగా నివేశన స్థలాలను అందించి, పోలీసు అమరుల త్యాగాలను స్మృతి పథంలో నిలిచిపోయేలా తోడ్పాటును అందించిందని అన్నారు.

**ఆసిఫ్ కు హోంగార్డు ఉద్యోగం ఇవ్వాలి : ఎమ్మెల్యే భూపతిరెడ్డి**

కాగా, అనేక కేసుల్లో నిందితుడిగా ఉన్న కరుడుగట్టిన నేరస్తుడు రియాజ్ ను పట్టుకునే ప్రయత్నంలో తీవ్రంగా గాయపడి హైదరాబాద్ లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సారంగాపూర్ యువకుడు సయ్యద్ ఆసిఫ్ కు వీలైతే పోలీసు శాఖలో హోంగార్డు ఉద్యోగం కల్పించాలని ఈ సందర్భంగా రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి ప్రతిపాదించారు. దీనిపై డీ.జీ.పీ శివధర్ రెడ్డి సానుకూలంగా స్పందించారు. త్వరలోనే రాష్ట్ర పోలీసు శాఖలో హోంగార్డు పోస్టుల భర్తీ కోసం ప్రభుత్వం నోటిఫికేషన్ వెలువరించనుందని, ఆ సందర్భంగా సయ్యద్ ఆసిఫ్ కు హోంగార్డు ఉద్యోగం కల్పించేలా కృషి చేస్తామని అన్నారు. అంతకుముందు సుభాష్ నగర్ లోని పోలీస్ విశ్రాంతి గృహం వద్దకు చేరుకున్న డీ.జీ.పీ శివధర్ రెడ్డిని ఐ.జీ చంద్రశేఖర్ రెడ్డి, కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి, సీ.పీ సాయి చైతన్య తదితరులు పూల మొక్కలు అందించి ఘనంగా స్వాగతం పలుకగా, డీ.జీ.పీ పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించారు.

## సిఐటియు రాష్ట్ర 5వ మహాసభలను జయప్రదం చేయండి

**టేక్మాల్ అక్టోబర్21, మనసాక్షి:**



సిఐటియు తెలంగాణ రాష్ట్ర ఐదవ మహాసభలను విజయవంతం చేయాలని, సిఐటియు మెదక్ జిల్లా కార్యదర్శి ఏ మల్లేశం అన్నారు. మంగళవారం మండల పరిధిలోని బొడ్మాట్ పల్లి గ్రామంలో, బావన నిర్మాణ కార్మికులచే, సిఐటియు మహాసభలను విజయవంతం చేయాలని పోస్టర్ ఆవిష్కరించారు. డిసెంబర్ 7 8 9వ తేదీలో మెదక్ పట్టణంలో జరుగుతాయన్నారు. ఈ సమావేశంలో కార్మికులకు సంబంధించిన అనేక సమస్యలను పరిష్కరించే విధంగా, చర్చలు జరుగుతాయన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులపై అవలంబిస్తున్న సరళీకరణ ఆర్థిక విధానాలకు వ్యతిరేకంగా కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం పోరాడుతున్నది సిఐటియు మాత్రమే అని ఆయన అన్నారు ప్రస్తుతం కేంద్రంలో నరేంద్ర మోడీ , రాష్ట్రంలో రేవంత్ రెడ్డి కార్మిక కర్షక వ్యతిరేక విధానాలకు పలుపడుతూ, ఇన్సూరెన్స్ టెలికాం రంగాలను ప్రైవేటుపరం చేస్తుందన్నారు. బ్యాంకుల్లో సైతం ప్రైవేట్ పెట్టుబడుదారులను పెద్ద ఎత్తున ఆహ్వానించడం సిగ్గుచేటని ఆయన విమర్శించారు. నాలుగు లేబర్ కోడ్స్ తెచ్చి లేబర్ కోడ్ కార్మికుల పట్టణ కొట్టారని గుర్తు చేశారు. తెలంగాణలో ఆరు గ్యారెంటీ ల పేరుతో ప్రజలను మోసం చేసి అబ్బం గడుపుకుంటుందన్నారు. కిందిస్థాయి అంగన్వాడి ఆశ మధ్యాహ్న భోజన కార్మికులు ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లతో పాటు అనేక రంగమైన పార్ట్ టైం ఉద్యోగుల గౌరవ వేతనం పెంచడం లేదని ఆయన ఎద్దేవా చేశారు. హక్కుల కోసం ధర్నాలు చేసే వారిపై ఉక్కు పాదం మోపడం ఈ ప్రభుత్వాలకు అలవాటు అయిందని ఆయన విమర్శించారు. సమ్మె చేయడం కార్మికుల హక్కు దానిని ఎవరు హరించిన పాతరేస్తామని ఆయన మండిపడ్డారు. కార్మికుల హక్కులను కాపాడుకోవడం తెలంగాణ రాష్ట్రం మొత్తం కార్మికుల ప్రక్షాళ ఉండేవారు డిసెంబర్ 7,8,9, తేదీలలో మెదక్ పట్టణంలో సమావేశమై పరిష్కరించే దిశగా కృషి చేస్తారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో, భవాని నిర్మాణ కార్మిక మండల అధ్యక్షులు, లాలు, ఆ సంఘం నాయకులు, మల్లేష్, శ్రీనివాస్, సాయిలు, మర్పల్లి మల్లేశం, శివయ్య, తదితరులు ఉన్నారు.

## తెలంగాణ రైజింగ్ - 2047 సిటిజన్ సర్వే

**పెద్దపల్లి ధర్మారం, అక్టోబర్ 21, మన సాక్షి,**

తెలంగాణా రాష్ట్ర భవిష్యత్ రూపకల్పనకై ఉద్దేశించిన "తెలంగాణ రైజింగ్ - 2047 " సిటిజన్ సర్వే కు ప్రజల నుండి విశేష స్పందన లభిస్తోంది. ఇప్పటివరకు ఈ సిటిజన్ సర్వే లో కేవలం తెలంగాణ నుండే వివిధ ప్రాంతాల పౌరులు పాల్గొని తమ విలువైన సమాచారాన్ని అందచేశారు.భారత దేశ స్వాతంత్ర్యానికి వంద సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా 2047 నాటికి తెలంగాణ రాష్ట్రం ఎలా ఉండాలో ప్రజల నుండి తగు సలహాలు, సూచనలు చేపట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం "తెలంగాణ రైజింగ్ - 2047 " సిటిజన్ సర్వేను చేపట్టింది. రాష్ట్ర ప్రభుత్వం గత వారం ప్రారంభించిన ఈ సర్వే ఈనెల 25 వతేదీ తో ముగుస్తుంది. ఈ సర్వే రాష్ట్రంలోని ప్రతీ ఒక్కరికీ అందుబాటులో ఉన్నందున www.telangana.gov.in /telanganarising అనే వెబ్సైట్ ను సందర్శించి ప్రతీ ఒక్కరు తమ అమూల్యమైన సలహాలు , సూచనలను అందించాల్సింగా జిల్లా కలెక్టర్ ఒక ప్రకటనలో తెలియ చేశారు.



## పేకాట స్థావరంపై పోలీసుల దాడి

**కంగ్టి, అక్టోబర్ 21, మన సాక్షి :-**



సంగారెడ్డి జిల్లా కంగ్టి మండల బోర్గిలో సోమవారం రాత్రి బాబురావు కిరాణా షాపు ఎదుట పేకాట ఆడుతున్నారని నమ్మదగిన సమచారం రావడంతో వెంటనే ఎస్ఐ దుర్గా రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ రాజకుమార్ సిబ్బంది కలిసి రైడ్ చేయగా ఏడుగురు పేకాట ఆడుతుండగా వారిని పట్టుకోవడం జరిగిందని తెలిపారు.వారి వద్ద నగదు రూ.3500 సీజ్ చేసి కేసు నమోదు చేశామన్నారు. తర్వాత వారిని కోర్టులో ప్రవేశ పెట్టడం జరుగుతోంది. మండలంలో ఎవరైనా పేకాట ఆడితే పోలీసు వారికి సమాచారం ఇవ్వండి,వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని ఎస్ఐ దుర్గా రెడ్డి తెలిపారు.

# ఘనంగా పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం

సూర్యాపేట ,అక్టోబర్ 21 మనసాక్షి



సమాజంలో నేడు రోజు రోజుకు పోలీసు బాధ్యత మరింత పెరుగుతుందని దానికి అనుగుణంగా పనిచేసి ప్రజల మన్ననలు పొందాలని జిల్లా కలక్టర్ తేజస్ నందలాల్ పవార్అన్నారు. పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం పురస్కరించుకొని మంగళవారం సూర్యాపేట జిల్లా పోలీస్ కార్యాలయం లో పోలీసు అమరవీరులకు ఘనమైన నివాళి ఘటిస్తూ వారి స్మృతిలో పరేడ్ నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్,జిల్లా ఎస్పీ నరసింహ తో కలిసి పోలీసు అమరవీరులకు పుష్ప గుచ్చాలతో శ్రద్ధాంజలి ఘటించారు. పోలీసు సిబ్బంది, అధికారులు తమ స్మృతి పరేడ్‌తో నివాళులు అర్పించారు. పోలీస్ అమరవీరుల కుటుంబాలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని వారి సంక్షేమానికి కృషి చేస్తామని జిల్లా కలెక్టర్,ఎస్పీ తెలిపారు. 2015 సం. ఏప్రిల్ ఒకటవ తేదీన సూర్యాపేట జిల్లా కేంద్రం కొత్త బస్టాండ్ వద్ద ఉగ్రవాదుల దాడిలో అమరులైన కానిస్టేబుల్ లింగయ్య మరియు హోంగార్డు మహేశ్వర్ కుటుంబాలకు 200 గజాల చొప్పున ఇంటి స్థలాన్ని కేటాయించి వారికి పట్టా అందించారు. జిల్లాలో అమరులైన హెడ్ కానిస్టేబుల్ బడే సాహెబ్, కానిస్టేబుల్ లింగయ్య హోంగార్డు మహేశ్వర్ ల పిల్లల్లకు చదువుల ఖర్చులకు గాను జిల్లా కలెక్టర్ నిధుల నుండి ఆర్థిక సహాయం అందించారు. పోలీసు అమరవీరుల కుటుంబ సభ్యులు హాజరై తమ కన్నీళ్లతో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గత సంవత్సర కాలంలో దేశవ్యాప్తంగా శాంతిభద్రతల రక్షణ ప్రజల రక్షణలో విధులు నిర్వర్తిస్తూ అసాంఘిక శక్తుల చేతుల్లో అమరులైన 191 మంది పోలీసు జవాన్లను స్మరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ మాట్లాడుతూ రోజు రోజుకు సమాజంలో పోలీసు బాధ్యత పెరుగుతుందని , బాధ్యతలకు అనుగుణంగా పోలీసు సిబ్బంది కూడా అన్ని పరిస్థితులకు ఎదురు నిలుస్తూ జిల్లాలో పోలీసు సిబ్బంది బాధ్యతగా విధులను నిర్వర్తిస్తున్నారన్నారన్నారు.

జిల్లా ఎస్పీ నరసింహ మాట్లాడుతూ రెండు రోజుల క్రితం నిజామాబాద్ జిల్లాలో నేరస్తుని దాడిలో అమరుడైన కానిస్టేబుల్ ప్రమోద్ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రజల తరఫున జిల్లా పోలీస్ శాఖ తరపున ఘనమైన నివాళి ఘటిస్తున్నానని తెలిపారు. నేటి ప్రశాంత సమాజం పోలీసు అమరవీరుల ప్రాణాల త్యాగ ఫలితమేనని, శాంతిభద్రతలు కాపాడుటలో పోలీసు 24 గంటలు నిర్విరామంగా పనిచేస్తూ ప్రాణాలను సైతం ఫణంగా పెట్టి ప్రజలకు రక్షణ కల్పిస్తున్నారు.

తెలంగాణ రాష్ట్రంలో ఈరోజు నక్సలైట్ల ప్రభావం తగ్గడంలో, తగ్గించడంలో పోలీసుల విరోచిత కృషి, పోలీసుల ప్రాణ త్యాగ ఫలితమే అన్నారు. ప్రభుత్వ సహాయంతో శాంతిభద్రతలను కాపాడటంలో పోలీసులు అన్ని విధాలుగా కృషి చేస్తున్నారని, మునుముందు కూడా శాంతి భద్రతలను కాపాడటంలో ప్రాణాలను సైతం లెక్క చేయక పని చేస్తాము అన్నారు..

స్మృతి పరేడ్ కమాండర్ గా ఆర్ఎస్ఐ అశోక్ వ్యవహరించగా, జిల్లా అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డి 191 మంది పోలీస్ అమరుల పేర్లను స్మరించారు. పోలీసు కళాబృందం వారు సాంస్కృతిక కార్యక్రమాలతో నివాళి ఘటించారు.

ఈ కార్యక్రమం లో జిల్లా అధనపు ఎస్పీలు రవీందర్ రెడ్డి, జనార్దన్ రెడ్డి, డి.ఎస్.పి ప్రసన్నకుమార్, డిఎస్పి నర్సింహ చారి, డిఎస్పి రవి, ఏ ఓ మంజు భార్గవి, పోలీసు అమరవీరుల కుటుంబ సభ్యులు, సిఐలు శివశంకర్, రాజశేఖర్, నాగేశ్వరరావు, నరసింహారావు, వెంకటయ్య, రామకృష్ణా రెడ్డి, ప్రతాప్, అధ్యక్షులు రామచందర్ గౌడ్, అర్ఎస్సైలు ఎం.అశోక్, కె అశోక్, సురేష్, సాయిరాం, రాజశేఖర్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# పంచాయతీ వర్కర్స్ రాష్ట్ర 5 వ మహాసభలను జయప్రదం చేయండి

పెన్ పహాడ్, అక్టోబర్ 21, మన సాక్షి:



అక్టోబర్ 24, 25 న మహబూబాద్ జిల్లా గార్ల లో జరిగే గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఐదవ మహాసభలను జయప్రదం చేయాలని సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షులు ధనియాకుల శ్రీనివాస్ తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని నాగులపాటి అన్నారం గ్రామంలో మహాసభల పోస్టర్ ను వారు ఆవిష్కరించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలో భాగంగా పంచాయతీ సిబ్బందిని పర్మినెంట్ చేయాలి వేతనాలు పెంచాలి అన్నారు. పంచాయతీ సిబ్బందికి ఉద్యోగ భద్రత లేదని ఉద్యోగ భద్రత కల్పించాలని రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఐదు లక్షలు మరియు ఇన్సూరెన్స్ ఈఎస్ఐ పిఎఫ్ సౌకర్యం కల్పించాలని వారు డిమాండ్ చేశారు . జీవో నెంబర్ 51 ని సవరించాలని మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, పాత కేటగిరీలన్నింటినీ కొనసాగించాలని వారు అన్నారు. చాలామంది గ్రామపంచాయతీ వర్కర్స్ ఆరోగ్యానికి గురై చనిపోతున్నారని వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగ అవకాశాన్ని కల్పించాలన్నారు. మరణించిన కార్మికుని దహన సంస్కారాలకు 20,000 చెల్లించాలని, కార్మికులందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇళ్ల స్థలాన్ని కేటాయించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాటం చేస్తున్న సిఐటియు అనుబంధ గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ మహాసభల విజయవంతం కోసం ప్రతి ఒక్కరూ హార్థిక ఆర్థిక సహాయ సహకారాలు అందించాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ పోస్టర్ ఆవిష్కరణలో గ్రామపంచాయతీ వర్కర్స్ మరియు నాయకులు గర్నె నాగరాజు, నకిరేకంటి సత్య%శీ%, కొండేటి సైదులు,శ్రీకాంత్, వెంకన్న దొంతగాని వీరస్వామి ,తథితరులు పాల్గొన్నారు.

# ఖాళీగా ఉన్న అంగన్వాడీ కేంద్రాలను భర్తీ చేయాలి

అర్వపల్లి , అక్టోబర్ 21 మన సాక్షి



ఖాళీగా ఉన్న అంగన్వాడీ కేంద్రంలో టీచర్ పోస్టులను ఆయా పోస్టులను వెంటనే భర్తీ చేయాలని అంగన్వాడి మండల కమిటీ అధ్యక్షురాలు కంభంపాటి ధనలక్ష్మి అన్నారు. మంగళవారం అంగన్వాడి కేంద్ర నిర్వాహకులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను స్థానిక ఎంఈఓ బాల నాయక్ దృష్టికి తీసుకొచ్చి వినతిపత్రం ఇచ్చినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన విద్యా విధానం అంగన్వాడీలకే అప్పచెప్పాలని అన్నారు. విద్యా వాలంటీర్లను నియమించి వారికి ఇస్తానన్న వేతనాన్ని అంగన్వాడి టీచర్లకు ఆయాలకు ఇవ్వాలని అన్నారు. చిన్నపిల్లలను ప్రైవేటు పాఠశాలలకు పంపించకుండా ప్రభుత్వ నిర్వహిస్తున్న అంగన్వాడీ కేంద్రాలకు పంపించినాలని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడి విద్య వ్యవస్థను ఇంకా అభివృద్ధి పరచాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తుకు ఎలాంటి నిర్ణయం తీసుకున్న మేము అంగీకరిస్తామని మా విధులు సక్రమంగా నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మంపాటి ధనలక్ష్మి తో పాటు మండల నాయకులు, బండెల భాగ్యమ్మ, జిల్లా నవనీత కిరణ్ కుమార్, దాసరి సునంద విషయ ముదిరాజ్, ఈదుర స్వర్ణ, దావుల సంధ్య పాల్గొన్నారు.

# గుర్తుతెలియని మృతదేహం లభ్యం

దేవరకొండ, అక్టోబర్ 21 మనసాక్షి :



నల్గొండ జిల్లా దేవరకొండ పట్టణంలో కొత్త బస్టాండ్‌లో మంగళవారం ఉదయం గుర్తుతెలియని మగ వ్యక్తి మృతదేహం లభ్యం కావడంతో స్థానికంగా కలకలం రేగింది. ఈ ఘటనపై సమాచారం అందుకున్న దేవరకొండ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు ప్రారంభించారు. మృతుడి వయసు సుమారు 55 సంవత్సరాలు పైబడి ఉండవచ్చని, చూసేందుకు బిచ్చగాడి వాలె ఉన్నాడని పోలీసులు తెలిపారు. మృతుడి ఎత్తు 5.5 అడుగులు కలిగి లేత గోధుమరంగు గీతలు కల్గిన టీ-షర్ట్ ధరించి ఉన్నాడు. అతనికి గుబురు గడ్డం, జూలపాల జుట్టు ఉన్నట్లు గుర్తించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతికి గల కారణాలు ఇంకా తెలియాల్సి ఉంది. మృతుడి వివరాలు ఎవరికైనా తెలిసినా, ఆచూకీ గురించి ఏమైనా సమాచారం ఉన్నా వెంటనే తమకు తెలియజేయాలని దేవరకొండ పోలీసులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.
దేవరకొండ సిఐ (సీఐ) నెం: 8712670154 ఎస్సై ( ఎస్సై) నెం: 8712570236 పై నంబర్లకు కానీ స్థానిక పోలీస్ స్టేషన్‌కు కానీ కాల్ చేయాలని కోరారు. సీఐ వెంకట్ రెడ్డి తెలిపారు.

# రాష్ట్ర అండర్ 17 కబడ్డీ పోటీలకు ఎంపికైన పద్మజకు సన్మానం

రామసముద్రం అక్టోబర్ 21 మనసాక్షి :



అన్నమయ్య జిల్లా రామసముద్రం మండలం లోని దిన్నిపల్లె సమీపంలో ఉన్న ఆదర్శ పాఠశాల ఇంటర్ మీడియట్ చదువుతున్న ఆర్ నడింపల్లె గ్రామానికి చెందిన గుండ్ల రమేష్ కుమార్తె పద్మజ రాష్ట్ర స్థాయి అండర్ 17 ఎంపికయ్యారు. ఈ విషయం తెలుసుకున్న మండల జడ్పీటీసీ సి హెచ్ రామచంద్రారెడ్డి ఎంపికైన ఆ విద్యార్థి ఇంటికి వెళ్లి అభినందనలు తెలిపి శాలువతో ఘనంగా సన్మానించారు. క్రీడాకారిని పద్మజ నీవు బాగా కష్ట పడి కబడ్డీ ఆటలో ఉత్తమ నైపుణ్యం కనబరిచి భారత దేశానికి ఆడి మనగ్రామం, మనరాష్ట్రం పేరుప్రఖ్యా తలు తీసుకురావాలని ఆమెకు తెలియజేసారు. జడ్పీటీసీ మాట్లాడుతూ కబడ్డీ ఆటలో నడింపల్లె గ్రామ క్రీడా కారులు అగ్రగామిగా ఉన్నారని. ఎందరో కబడ్డీ క్రీడాకారులకు పుట్టినిల్లు నడింపల్లె గ్రామం అని కొనియాడారు. స్వాతంత్రం వచ్చినప్పటి నుండి గ్రామంలో కబడ్డీ. వాలీబాల్ పోటీలు నిర్వహిస్తున్నామని తెలియజేసారు. ఎందరో క్రీడా కారులు బెంగళూరు, హైదరాబాద్ లలో క్లబ్ లలో ఆడుతున్నారన్నారు. నడింపల్లె గ్రామానికి చెందిన క్రీడాకారులకు తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో జడ్పీటీసీ రామచంద్రారెడ్డి ని గుండ్ల రమేష్ కుటుంబ సభ్యులు శాలువ కప్పి సన్మానం చేశారు. ఈకార్యక్రమంలో జడ్పీటీసీ రామచంద్రా రెడ్డి, గుండ్ల రమేష్ గ్రామస్థులు పాల్గొన్నారు.

# అయ్యప్పలకు అన్నదానం

పెన్ పహాడ్, అక్టోబర్ 21 ( మన సాక్షి )



అయ్యప్పలకు అన్నదాన కార్యక్రమము మండల పరిధిలోని అన్నారం బ్రిడ్జి గ్రామంలో జరిగినది అన్ని దానముల కన్నా అన్నదానం గొప్పదని బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు మీసాల లింగయ్య అన్నారు. మండల పరిధిలోని అన్నారం బ్రిడ్జి గ్రామంలోని అయ్యప్ప స్వాములకు బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు మీసాల లింగయ్య పుట్టినరోజు సందర్భంగా మంగళవారం స్థానిక సీతారాముల వారి దేవాలయంలో మీసాల లింగయ్య కళమ్మ దంపతులు ఘనంగా అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని దానముల కన్నా అన్నదానం గొప్ప దానాలలో ఒకటిగా పరిగణించబడుతుంది అని, మరియు అయ్యప్ప భక్తులకు సేవ చేయడం అదృష్టంగా భావిస్తున్నానని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు జెల్ల సాయి, రామినేని ఆనంద్, అయ్యప్ప స్వాములు తదితరులు పాల్గొన్నారు.

# టీఎస్ యుటిఎఫ్ మండల శాఖ అధ్యక్షుడిగా కోటమర్తి



అర్వపల్లి, అక్టోబర్ 21 మన సాక్షి

తెలంగాణ రాష్ట్ర, యుటిఎఫ్ మండల అధ్యక్షుడిగా కోటమర్తి వీరన్న, ఎస్ఏ జెడ్పిహెచ్ అర్వపల్లి, మండల ప్రధాన కార్యదర్శిగా నల్లగంటి వెంకన్న ఎస్జిటి రామన్నగూడెం ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు, ఎన్నికల పరిశీలకుడు యు టీ ఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎన్ సోమయ్య తెలిపారు. మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యలపై అనునిత్యం పోరాడుతున్న యువకులను ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. మిగతా కార్యవర్గంలో, ఉపాధ్యక్షుడిగా ఖాకీ శీనయ్య, మహిళా ఉపాధ్యక్షురాలుగా విజిత కోశాధికారిగా ఉప్పునూతల శేఖర్, కార్యదర్శులుగా, వి గౌతమి, సొల్లేటి వెంకటేశ్వర్లు, చల్ల వెంకటేశ్వర్లు, జతంగి నాగయ్య, ఆడిట్ కన్వీనర్ ఆర్ నాగరాజు, సోమయ్య, క్రీడవిభాగం, కన్వీనర్ పీ హరీష్ లు ఎన్నుకోబడ్డారు , ఈ కార్యక్రమంలో ఏం సత్యనారాయణ కే నరసయ్య అశోక్ పాల్గొన్నారు.

# బీసీలను ఓటు బ్యాంకుగా వాడుకుంటున్నారు

## టీఆర్పీ రాష్ట్ర కార్యదర్శి వట్టే జానయ్య యాదవ్

సూర్యాపేట, అక్టోబర్ 21 మనసాక్షి



రాజకీయ పార్టీలు బీసీలను కేవలం ఓటు బ్యాంకుగా మాత్రమే చూసి, వారి నిజమైన అభివృద్ధిని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నాయని టీఆర్పీ రాష్ట్ర కార్యదర్శి వట్టే జానయ్య యాదవ్, తీవ్రంగా విమర్శించారు. సూర్యాపేట, జిల్లా కేంద్రం లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడుతూ ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాల్సిన బాధ్యత తీసుకోవాలని డిమాండ్ చేశారు. తాజాగా ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెంబర్ 9 మోసపూరిత కుట్రగా పేర్కొంటూన్నామని , బీసీల హక్కులను హరిస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీలు విద్య, ఉపాధి, రాజకీయ రంగాలలో వెనుకబడిపోవడానికి కారణం అన్ని పార్టీల నిర్లక్ష్యమేనని, బీసీలకు నిజమైన న్యాయం జరగాలంటే వారు ఐక్యంగా నిలబడాలని జానయ్య యాదవ్, పిలుపునిచ్చారు. టీఆర్పీ పార్టీ ఎల్లప్పుడూ బీసీల హక్కుల కోసం నిత్యం పోరాడుతుందని ఆయన పేర్కొన్నారు. ఇటీవల నిర్వహించిన బిసి బంద్ పాక్షికంగా విజయవంతమైందని, అయితే మెజార్టీ బిసి ఓట్లతో గెలిచిన నాయకులు కూడా బంద్ కార్యక్రమంలో పాల్గొనకపోవడం దురదృష్టకరమని అన్నారు. బీసీలను మోసం చేసే కుట్రలు ఎంత జరిగినా, మా పోరాటం ఆగదని,బీసీలకు వారి గౌరవం, హక్కులు సాధించే వరకు టీఆర్పీ నిరంతరం పోరాటం చేస్తూనే ఉంటుందన్నారు..ఈ కార్యక్రమంలో టీ అర్ పి నాయకులు చాంద్ పాషా,మీర్ అక్బర్ , కుంభం నాగరాజు , అన్నపర్తి రాజేష్, ఆవుల అంజయ్య, శివ , బొమ్మగాని సైదులు గౌడ్, వల్లాల సైదులు, సైదులు, మల్లేష్, , సుమన్, కోటి, వల్లాల బుచ్చయ్య, గుంటూరు విజయ్, కరుణాకర్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదంలో యువకుడికి తీవ్రగాయాలు

మేళ్లచెరువు,అక్టోబర్21,మనసాక్షి:



రోడ్డు ప్రమాదంలో యువకుడికి తీవ్రగాయాలు అయిన ఘటన మేళ్లచెరువు మండల కేంద్రంలో మంగళవారం చోటుచేసుకున్నది. ఎస్సై పరమేష్ తెలిపిన వివరాలను బట్టి...మేళ్లచెరువు మండలం వెల్లటూరు గ్రామానికి చెందిన యువకుడు బైరపంగు కళ్యాణ్ స్వగ్రామం నుండి బైక్ పై వస్తూ మేళ్లచెరువు కోదాడ మెయిన్ రోడ్ పైకి ఒక్కసారిగా వచ్చాడు.బైక్ అదుపు తప్పి అటుగా వెళ్తున్న లారీ కిందకు దూసుకెళ్లింది.లారీ వెనుక చక్రాల క్రింద పడిపోవడంతో కళ్యాణ్ కు తీవ్రగాయాలు అయ్యాయి.బైక్ నుజ్జునుజ్జయింది.యువకుడికి మెరుగైన చికిత్స కోసం ఖమ్మం తరలించారని,కళ్యాణ్ తండ్రి ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# తెలంగాణ రైజింగ్ విజన్ - 2047 సర్వేలో భాగస్వాములు కావాలి

నారాయణపేట టౌన్, అక్టోబర్ 21మనసాక్షి :-



తెలంగాణ రాష్ట్రాన్ని రానున్న రోజులలో అభివృద్ధి, సంక్షేమ రంగాలలో అగ్రగామిగా నిలిపేందుకు గాను రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రైజింగ్ విజన్ - 2047 అంశాలతో డాక్యుమెంటును రూపొందిస్తున్నదని, ఈ సర్వేలో ఉద్యోగులు, అన్ని వర్గాల వారు భాగస్వాములు కావాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆకాంక్షలకు అనుగుణంగా రూపొందిస్తున్న ఈ విజన్ 2047 డాక్యుమెంట్ తయారీలో ప్రతి ఒక్క పౌరుడు పాల్గొనేలా సిటిజన్ సర్వే చేపట్టారని అన్నారు. అక్టోబర్ 10 న ప్రారంభమైన ఈ సర్వేలో ఇప్పటికే ప్రజలు, ప్రవాస భారతీయులు పెద్ద ఎత్తున పాల్గొంటున్నారని తెలిపారు. ఈ సర్వేలో ప్రతీ ఉద్యోగి పాల్గొని తమ సలహాలు, సూచనలు అందించాల్సిందిగా కోరుతూ రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 14వ తేదీన సర్క్యులర్ జారీ చేసిందని కలెక్టర్ తెలిపారు. ఈనెల 25 వ తేదీ వరకు కొనసాగే విజన్-2047 సర్వేలో అందరు ఉద్యోగులు పాల్గొనడంతో పాటు ఈ సర్వే లింక్ ను, క్యూఆర్ కోడ్ ను తమ తమ కార్యాలయాల్లో ప్రదర్శించాలని, ఈ సర్వే గురించి విస్తృత ప్రచారం నిర్వహించాలని సూచించారు. తెలంగాణ రైజింగ్ విజన్ - 2047 డాక్యుమెంటరీని రూపొందించడంలో ప్రతి రాష్ట్ర పౌరుడు భాగస్వామ్యమై సిటిజన్ సర్వేలో పాల్గొని తమ ఆలోచనలను పంచుకోవాలని కలెక్టర్ తెలిపారు.

# అమరవీరుల సంస్మరణ దినోత్సవం

రామసముద్రం అక్టోబర్ 21మనసాక్షి

అన్నమయ్య జిల్లా రామసముద్రం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ లో మంగళవారం సీఐ సత్యనారాయణ, ఎస్సై డి. రమేష్ బాబు ఆధ్వర్యంలో ఏ ఎస్సై హిమాచలపతి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. దేశ శాంతి%-%భద్రతల కోసం ప్రాణత్యాగం చేసిన పోలీసు అమరవీరులను స్మరించుకుంటూ, పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ లో ఘనంగా నిర్వహించారు. పోలీసు స్టేషన్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వీరజవాన్లకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏ ఎస్ ఐ హిమచలపతి మాట్లాడుతూ దేశ శాంతి భద్రతల కోసం ప్రాణత్యాగం చేసిన పోలీసుల అమరవీరుల స్మరించుకుంటూ,త్యాగం మరువలేనిది అని కొనియాడారు. కార్యక్రమంలో ఏ ఎస్ ఐ హిమాచలపతి, కిరణ్ యాదవ్, మహ్మద్ బాషా సురేంద్ర యాదవ్,లత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మత్తు ట్యబ్లెట్స్ అమ్ముతున్న ఏడుగురు అరెస్ట్

**నల్లగొండ , అక్టోబర్ 21, మన సాక్షి.**



మత్తు పదార్థాలు ( టాబ్లెట్స్) సేవిస్తున్న అమ్ముతున్న 17 మందిపై ఎన్డిఎస్ యాక్ట్ కేసు నమోదు చేసి అరెస్టు చేసినట్లు నల్గొండ డిఎస్పి శివరాం రెడ్డి తెలిపారు. మంగళవారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ

మహమ్మద్ జబీఉల్లా, హాఫీజ్ ఆర్. పి రోడ్డు, రహమాన్ బాఘ్ కాలనీ, నల్గొండ. దారం కృష్ణ తొర్రూర్, మహబూబాబాద్ జిల్లా.వీరితో పాటు స్పాస్మో టాబ్లెట్స్ సేవిస్తున్న (15) మందిని గుర్తించి అందులో (5) వ్యక్తులను అరెస్టు చేయడం జరిగినదని తెలిపారు. ఇక నుండి మత్తు పదార్థాలు సేవించే వారిపై కేవలం కౌన్సెలింగే కాకుండా కేసులు కూడా నమోదు చేయడం జరుగుతుందనీ హెచ్చరించారు

. ఈనెల 20వ తేదీమధ్యాహ్నం సమయంలో తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో సిబ్బంది నల్గొండ 1 టౌన్ పోలీసులు సంయుక్తంగా, నమ్మదగిన సమాచారం మేరకు, మునుగోడ్ రోడ్ లో ఆకస్మిక వాహన తనిఖీ నిర్వహిస్తుండగా, పోలీసులను గమనించి మత్తు పదార్థాలు (స్పాస్మో టాబ్లెట్స్) తీసుకొని ఒక మోటర్ సైకిల్ పై పారిపోతున్నాడు. మహమ్మద్ జబీయుల్లా వెంబడించి పట్టుబడి చేసి విచారించగా, తనకు వివాహమై ఒక్క పాప, పంజేష ఏరియాలో ఉంటూ, ఫ్రిజ్ మెకానిక్ గా పని చేస్తూ ఉంటూ (5) సంవత్సరాలుగా, మత్తు పదార్థాలకు బానిసై, వాటిని తీసుకోవడం ద్వారా ఒక్క రకమైన (మత్తు) కిక్కు వస్తుందని, తక్కువ ధరలో (స్పాస్మో టాబ్లెట్స్) కొనుగోలు చేయవచ్చు అని అలవాటు చేసుకున్నాడు. గత ఫిబ్రవరి 2024 లో కూడా తనపై రెండు కేసులు అయి జైలుకు వెళ్ళి రావడం జరిగినదనీ తరువాత తిరుమలగిరి దగ్గర ఒక మిల్లులో పని చేస్తూ, కష్టం చేయలేక 3 నెలల క్రితం మళ్ళీ టాబ్లెట్స్ గురించి వాకబు చేస్తూ, నల్గొండ లో పోలీసులు టైట్ చేస్తున్నారని అవి ఇక్కడ దొరకకపోవడంతో మహబూబాబాద్ జిల్లా, తొర్రూరు లోని వెంకటరమణ మెడికల్ స్టోర్ నిర్వహకుడు అయిన దారం కృష్ణ సాయి వీటి గురించి అడిగి, ఎలాంటి డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా టాబ్లెట్స్ ఒక్క షీట్ (8–టాబ్లెట్స్) 100/– రూపాయల చొప్పున కొనుగోలు చేసి నల్గొండ టౌన్ లో టాబ్లెట్స్ సేవిస్తున్న వారికి ఆదిక రేటు ఒక్క షీట్ 200/– రూపాయలకు అమ్మి లాభం గడించవచ్చు అని పథకం వేసి అతని దగ్గరికి బైక్ పై వెళ్తూ దాదాపు 10 సార్లు కొనుగోలు చేసి నల్గొండ లో టాబ్లెట్స్ సేవించే వారికి అమ్ముతున్నాడని తెలిపారు. అందులో భాగంగా ఈనెల 19. న తన బైక్ పై తొర్రూరు లోని వెంకటరమణ మెడికల్ స్టోర్ వెళ్ళి అతని వద్ద సుమారు (08) బాక్సులు (ఒక్క బాక్స్ లో 18 షీట్లు) కొనుగోలు చేసి నల్గొండ లోని మునుగోడ్ రోడ్ లో టాబ్లెట్స్ వేసుకొనే అతడి స్నేహితులు అయిన ఆఫ్రోజ్, అహ్మెద్ అబ్దుల్ హాఫీజ్ ఏ ఖాజీమ్, ఓవైజ్, జావీద్ మరియు ఫెరోజ్ ఒక్కొకరికి ఒక్క షీట్ టాబ్లెట్స్ అమ్మి, మిగిలిన వాటిని నల్గొండ అమ్ముటకు తిరిగి బైక్ పై వస్తుండగా పట్టుబడి చేయగా చేసిన నేరం ఒప్పుకున్నట్లు తెలిపారు. మొదటి వ్యక్తి పట్టుబడి అనంతరం, అట్టి ఒప్పుకోలు ప్రకారముగా, తొర్రూరు పట్టణము లోని వెంకటరమణ మెడికల్ స్టోర్ కు వెళ్ళి అక్కడ దారం కృష్ణ సాయి ను పట్టుబడి చేయగా, అతని సొంత ఊరు తొర్రూరు అని, డి ఫార్మసీ మధ్యలో ఆపేసి తన నాన్న పేరు మీద ఉన్న వెంకట రమణ మెడికల్ షాప్ నిర్వహిస్తున్నాడు. వ్యాపారంలో బాగా నష్టం రావడంతో మత్తు పదార్థాలు (డ్రగ్స్) అయిన టాబ్లెట్స్ మరియు ట్ర మోడల్ టాబ్లెట్స్ ను సేవించడం ద్వారా మత్తుకు గురై యువకులు కిక్కు పొందుతారని, డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా అమ్మితే అధికముగా డబ్బులు సంపాదించవచ్చు అని ఆలోచించి, అవసరం ఉన్న వారికి 88/– రూపాయలు ఉన్న ఒక్క షీట్ 100/– రూపాయలకు ఎక్కువ రేటుకు అమ్ముతు లాభాలు సంపాదించేవాడు. మూడు నెలల క్రితం నల్గొండ పట్టణానికి చెందిన మహమ్మద్ జబీఉల్లా కావాలని అడగగా (10) సార్లు ఎక్కువ మొత్తంలో టాబ్లెట్స్ అమ్మి ఎలాంటి బిల్ లేకుండా ఇచ్చేవాడిని అని ఒప్పుకోగా అట్టి వెంకటరమణ మెడికల్ షాప్ ను డ్రగ్ ఇన్స్పెక్టర్ ఆద్వర్యంలో షాప్ రైడ్ చేసి దొరికిన టాబ్లెట్స్, రికార్డ్స్, షాప్ డాక్యుమెంట్ లను స్వాదీనము చేసుకొని షాప్ ను సీజ్ చేసి అరెస్టు చేయడం జరిగినట్లు తెలిపారు.

## పెండింగ్‌లో ఉన్న ఫీజు బకాయిలు చెల్లించాలి

**నారాయణఖేడ్, అక్టోబర్ 21, మన సాక్షి :**



సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ పట్టణంలో పెండింగ్‌లో ఉన్న రూ.200 కోట్ల ఫీజు బకాయిలు వెంటనే విడుదల చేయాలని ఖేడ్ ఎంఐఎం అధ్యక్షుడు మోహిద్ పటేల్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఫీజులు విడుదల చేయకపోవడంతో బీఏఎస్ పథకం కింద చదువుతున్న విద్యార్థులను పాఠశాల యాజమాన్యాలు తరగతులకు రానివ్వడం లేదని ఆయన తెలిపారు. దిని కారణంగా విద్యార్థులు చదువులో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వెంటనే చర్యలు తీసుకొని ఎస్సీ, ఎస్టీ నిరుపేద విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలిని మోహీద్ పటేల్ ప్రభుత్వాన్ని కోరారు

## కంగ్టిలో అమరవీరుల దినోత్సవ ర్యాలీ



**కంగ్టి, అక్టోబర్ 21, మన సాక్షి :-**

సంగారెడ్డి జిల్లా మండల కేంద్రమైన కంగ్టిలో మంగళవారం పోలీసుల అమరవీరుల దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు.కంగ్టి పోలీస్ స్టేషన్‌లో అమరవీరులకు ఎస్ఐ దుర్గా రెడ్డి, ఏఎస్ఐ రవీందర్ గౌడ్ సిబ్బంది ఘనంగా నివాళి అర్పించారు. అనంతరం స్థానిక పాఠశాల విద్యార్థినులతో కలిసి పట్టణంలో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. జై జవాన్ జై కిసాన్ అంటూ విద్యార్థులు నినాదాలు చేశారు.ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ పోలీసులు విధి నిర్వహణలో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పనిచేస్తారని చెప్పారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సుభాష్ , పోలీసులు ఉపాధ్యాయులు,విద్యార్థులు ఉన్నారు.

## ఇళ్ల నిర్మాణ పనులు పరిశీలించిన ఎంపీడీవో



**కంగ్టి, అక్టోబర్ 21,మన సాక్షి :-**

సంగారెడ్డి జిల్లా కంగ్టి మండల కేంద్రంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్లను ఎంపీడీవో సత్తయ్య మంగళవారం పరిశీలించారు. గ్రామంలో మొత్తం 27 ఇళ్లు మంజూరు కాగా, 21 మంది ఇళ్ల నిర్మాణం పనులు చేపడుతున్నారని తెలిపారు. 19 మంది లబ్ధిదారులకు పునాది బిల్లులు చెల్లించినట్లు చెప్పారు. మరో 8 మందికి లెంటల్ లెవెల్, అలాగే ఇద్దరు స్లాబ్ పనులు చేపడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి సుభాష్ లబ్ధిదారులు ఉన్నారు.

## ఎన్ ఎస్ ఎస్ ప్రత్యేక శిబిరం

**దేవరకొండ, అక్టోబర్ 21 మనసాక్షి**

:

-




నల్గొండ జిల్లా దేవరకొండ ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో తాటికొల్ గ్రామంలో జరుగుతున్న 7 రోజుల ప్రత్యేక శిబిరం ఐదవ రోజుకు చేరుకుంది. మంగళవారం ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు అద్భుతమైన సామాజిక సేవ కార్యక్రమాన్ని నిర్వహించారు.

**రైతు వేదిక ప్రక్కన కంప చెట్ల తొలగింపు**

శిబిరంలో భాగంగా ఐదవ రోజు వాలంటీర్లు తాటికొల్ గ్రామంలోని రైతు వేదిక ప్రక్కన ఉన్న కంప చెట్లను తొలగించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంలో భాగంగా విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని ఆ ప్రాంతాన్ని చదును చేశారు. ఈ శ్రమదానం ద్వారా రైతు వేదికకు మరింత ఆహ్లాదకరమైన వాతావరణం ఏర్పడింది. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాము ఆఫీసర్లు జయప్రకాశ్ నారాయణ మరియు నర్సింహా లతో పాటు కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్రోగ్రాము ఆఫీసర్లు వాలంటీర్ల సేవ స్ఫూర్తిని అభినందించారు.

## మాజీ ఉపసర్పంచ్ కుటుంబానికి అండగా ఆచారి

**వెల్దండ అక్టోబర్ 21,మన సాక్షి**



వెల్దండ గ్రామ మాజీ ఉపసర్పంచ్ ఇటీవల మరణించిన చిమ్ముల శ్రీనివాస్ రెడ్డి కుటుంబానికి జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి 1 లక్ష రూపాయల చెక్కు ను వారి కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా తల్లోజు ఆచారి మాట్లాడుతూ.. భారతీయ జనతా పార్టీకి 30 సంవత్సర క్రమశిక్షణ కలిగిన కార్యకర్తగా సేవలందించిన శ్రీనివాస్ రెడ్డి మరణం పార్టీకి తీరని లోటు అని అన్నారు. అలాగే ఇంకా 1 లక్ష 40 వేల రూపాయలను వారి పిల్లల పై చదువులకు అందిస్తామని హామీ ఇచ్చారు. మృతుని కుటుంబానికి భారతీయ జనతా పార్టీ అన్ని విధాలుగా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి అసెంబ్లీ బిజెపి పార్టీ కన్వీనర్ ఎన్నం శేఖర్ రెడ్డి, సింగిల్ విండో వైస్ చైర్మన్ రాజేందర్ రెడ్డి, తాటికొండ కృష్ణారెడ్డి, మోహన్ రెడ్డి, మట్ట పరమేష్ గౌడ్, మట్ట విష్ణు గౌడ్, రవికుమార్, శ్రీశైలం, దేవేందర్, కొండల్ యాదవ్, పెద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

## సూర్యాపేటలో ఘనంగా దీపావళి వేడుకలు

**సూర్యాపేట అక్టోబర్ 21 మనసాక్షి**



సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా నరక చతుర్దశి, దీపావళి వేడుకలు ఘనంగా నిర్వహించారు. తెల్లవారు జామునే తలంటు స్నానాలు చేసి నూతన పట్టు వస్త్రాలు ధరించాలి. కుటుంబ సమేతంగా ఒకచోట చేరి పాటలు పాడి నివాళులు ఇచ్చుకున్నారు. ఇంటి గుమ్మాలకు మామిడి తోరణాలు, బంతిపూలతో తోరణాలు కట్టి వేడుకలు నిర్వహించుకున్నారు. సాయంత్రం వేళ వ్యాపారస్తులు లక్ష్మీ పూజలు, వ్రతాన్ని నిర్వహించారు. రాత్రివేళ పెద్ద ఎత్తున నరకాసురుని సంహరించిన రోజున పురస్కరించుకొని బాణ సత్య కాల్చారు. సోమవారం దీపావళి పండుగ సందర్భంగా రెండో రోజు కేదారేశ్వర వ్రతం నిర్వహించుకున్నారు. నూతనగా పెళ్లి అయిన దంపతులు అత్తవారింటిలో కేదారేశ్వర వ్రతంలో పాల్గొన్నారు. చీకటి ప్రారదోలి వెలుగులు నింపాలని కోరుచు ఇంటి ముంగిట మట్టి, రంగురంగుల దీపపు ప్రమిదలు ఏర్పాటుచేసి నువ్వుల నూనెతో దీపాలు వెలిగించారు. జిల్లా వ్యాప్తంగా కులమతాలకతీతంగా రెండు రోజులపాటు దీపావళి వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. బాణాసంచా దుకాణాలు, పూల దుకాణాలు, స్వీట్ షాపులలో రద్దీ ఎక్కువగా కనిపించింది. రెండు రోజులపాటు జిల్లా వ్యాప్తంగా ఆనందోత్సవాలతో పండుగను నిర్వహించుకున్నారు. ఒకరికి ఒకరు దీపావళి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. మహిళలు వాయినాలు ఇచ్చి పుచ్చుకున్నారు.

## వైభవంగా ఆయుధ పూజ

**రామసముద్రం అక్టోబర్ 21మనసాక్షి**



అన్నమయ్య జిల్లా రామసముద్రం మండల పరిధిలో లోని పలు గ్రామల్లో వేకువ జామునుండి దీపావళి ఆయుధ పూజ సంబరాలు, చిన్నపిల్లలు నుండి పెద్దలు వరకు బాణసంచాలు కాల్చడంలో నిమగ్నమయ్యారు ఉదయమే తలస్నానం చేసి, కొత్త వస్త్రాలు ధరించి ఆనందోత్సహాలతో దీపావళి పండుగ జరుపుకున్నారు. పండుగ సెలవుల్లో జనం రాకతో పట్టనం, పల్లెసీమ గ్రామాలు కళకళలడు తున్నాయి.పల్లెల్లో పట్టణం లో ఎటుచూసిన బాణ సంచా వేడుకలు మిన్నంటు తున్నాయి కేద్రంలోని బజారు వీధులోవెలిసిన శ్రీ వాళీశ్వర స్వామి ఆలయం, దిగువపేటనందు గల చంద్రశేఖరస్వామి ఆలయం, చెంబకూరు కాశీ విశ్వేశ్వరస్వామి ఆలయం మూగవాడి పుండరీశ్వరఆలయం బలసముద్రం లో వాళీశ్వర స్వామి దేవాలయాల్లో దీపావళి పండగను ఘనంగా నిర్వహించిన అర్చకులు బాలస్వామి,తిన్నిలిస్వామి,అనిల్ స్వామి లోకనాథంస్వామి ,స్థానికం రాజేష్ స్వామి,శివా స్వామి, శంకర్ స్వామి, శివ పార్వతిలను పుష్పలతో అలంకరణచేసి అభిషేకాలు,కుంకుమా ర్చనలు నిర్వహించి భక్తులకు దర్శనబాగ్యంకల్పించి తీర్థ ప్రసాదాలు అందజేసిన అర్చకులు, పలు శివాలాయాల్లో కేదారీశ్వర వ్రతం కథ క్లుప్తంగాభక్తులకు వివరించిన అర్చకులు కథ విన్న భక్తులు పరవశించారు. అలాగే మండల కేంద్రంలోని కనగాని గ్రామానికి చెందిన వైసీపీ స్టేట్ జనరల్ సెక్రటరీ గెవన్న ఫర్టి లైజర్స్,టీడీపీ నాయకులు మాలేనత్తం రూపేష్ రెడ్డి కి చెందిన వాహనాలకు, వ్యవసాయ పనిముట్లుకు అర్చకులు వేద మంత్రాలతో పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ప్రత్యేక పూజలు బంగారు శ్రీనివాస జ్యులరీ రాజస్థాన్ రాష్ట్రానికి చెందిన షేటు బట్టలు షాపు,బంగారు పలు దుకాణలలో వైభవంగా దసరా, దీపావళి వేడుకలు ఘనంగా నిర్వహించారు.

## లక్ష్మీ కుబేర యాగం

**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అక్టోబర్ 21 మనసాక్షి**



కానాజీగూడ లోని మరకత శ్రీ లక్ష్మీ గణపతి దేవాలయం లో దీపావళి పండుగ పురస్కరించుకొని లక్ష్మీ కుబేర యాగం నిర్వహించిన ఆలయ వ్యవస్థాపకులు కార్య నిర్వాహకులు డాక్టర్ మోత్కూరు సత్యనారాయణ శాస్త్రి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పూజలో పాల్గొన్న వారికి సకల అష్టైశ్వర్యాలు కలుగుతాయని తెలిపారు. భక్తులు అనేక మంది స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భక్తులు పాల్గొన్నారు.

## పోలీస్ సిబ్బంది తో దీపావళి

**నాచారం,అక్టోబర్21,మన సాక్షి:**




దీపావళి పండుగను పురస్కరించుకుని ఎస్ఎస్–ఎస్ యూవసేన వ్యవస్థాపకుడు, కాంగ్రెస్ పార్టీ నాయకుడు మాజీ సైనికుడు మామిడాల సంతోష్ రెడ్డి నాచారం పోలీస్ స్టేషన్ సిబ్బందికి మిఠాయిలు, టపాకాయలు పంపిణీ చేసి దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సంతోష్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల భద్రత, శాంతి, సౌభ్రాతృత్వ వాతావరణం కోసం నిరంతరం శ్రమిస్తున్న పోలీస్ సిబ్బందికి మన సమాజం ఎప్పుడూ రుణపడి ఉంటుందన్నారు. వారి సేవలు దేశానికి పునాదుల వంటివి అని తెలిపారు. సమాజం సురక్షితంగా ఉందంటే ఆది పోలీసుల కృషి అన్నారు. ఈ కార్యక్రమంలో నాచారం కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మామిడాల రాజా రెడ్డి, ఇంటెలెక్చువల్ ఫోరమ్ జేఏసీ కన్వీనర్ రాంబాబు,ఎస్ ఎస్ ఎస్ యూవసేన సభ్యులు ముసుకుల లోకేందర్ రెడ్డి, మహేష్, లక్ష్మణ్, రాజశేఖర్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, శ్రీవన్, సాయి ప్రసాద్, విజయ్ సింగ్, అరెల్లా శ్రీధర్, శ్రీకాంత్, అక్షంత్ పడాల, రాజు, గణేష్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం

### జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

**నారాయణపేట టౌన్, అక్టోబర్ 21 మనసాక్షి :-**





విధి నిర్వహణలో, దేశ రక్షణ కోసం ప్రాణాలు కోల్పోయిన పోలీస్ అమర వీరుల సంస్మరణ (పోలీస్ ఫ్లాగ్ డే) దినం ను మంగళవారం జిల్లా పోలీస్ పరేడ్ గ్రౌండ్లో ఘనంగా నిర్వహించారు. పోలీసు పరేడ్ గ్రౌండ్లో నీ అమరవీరుల స్తూపం వద్ద జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, ఎస్పీ డాక్టర్ వినీత్ అదనపు ఎస్పీ రియాజ్ హుల్ హక్, డీఎస్పీ నల్లపు లింగయ్య పోలీస్ అధికారులు ఘనంగా నివాళులర్పించారు.ఈ సంద ర్భంగా జిల్లా కలెక్టర్ పట్నా యక్ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా సంఘవిద్రోహశక్తులచే పోరాడి చనిపోయిన పోలీస్ పోలీసు అమరుల త్యాగం భావితరాలకు స్ఫూర్తిగా నిలుస్తుందని అన్నారు. ప్రజల సంరక్షణ కోసం పోలీస్ వ్యవస్థ నిరంతరం 24ళ7 పనిచేస్తుందని, శాంతిభద్రతల పరిరక్షణ తో పాటు దేశ అంతర్గత భద్రత ప్రజల రక్షణ, ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ ఇలా ప్రతి సంద ర్భాల్లోనూ పోలీస్ వ్యవస్థ చాలా కీలకంగా పని చేస్తుందన్నారు. ఏక్కడ ఎ లాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగిన వెంటనే స్పందించి కంట్రోల్ చేయడం జరుగుతుందని చెప్పారు. శాంతిభద్రతలు పటిష్టంగా ఉన్నప్పుడే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని, మన రాష్ట్రం ఇంత అభివృద్ధి చెందడానికి పోలీస్ వ్యవస్థ పటిష్టంగా ఉందని తెలిపారు. అమరులైన పోలీసులకు, వారి కుటుంబాల కు ఎలాంటి అవసరాలు ఉన్న జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి పూర్తి సహకారం ఉంటుందని కలెక్టర్ తెలిపారు.అనంతరంఎస్పీ వినీత్ మాట్లాడుతూ పోలీస్ అమర వీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా అమరులైన పోలీసులకు ఈరోజు శ్రద్ధాంజలి ఘటించడం జరుగుతుందని తెలిపారు. ప్రపంచమంతా నిద్రలో ఉంటే పోలీసు మేల్కొని, శాంతిభ ద్రతల పరిరక్షణ నిమిత్తం నిరంతరం కాపలా కాస్తుంటారని ఎండ, వాన, పగలు, రాత్రి అనే తేడా లేకుండా కుటుంబంతో కలిసి జరుపు కునే పండగల్ని కూడా త్యజిం చి, ప్రజల కోసం శాంతి భద్రత ల పరిరక్షణలో ప్రాణాలని సైతం పణంగా పెట్టి ప్రజల కోసం సంఘ విద్రోహశక్తులచే పోరాడి వీర మరణం పొందిన పోలీసులు చేసిన త్యాగానికి సానుభూతి, గౌరవం చూపించ డం మనందరి బాధ్యత అని తెలిపారు.ఈ సంవత్సరంలో దేశవ్యాప్తంగా తీవ్రవాదులు, సంఘ విద్రోహక శక్తుల్లో 191 మంది పోలీసులు అమరు లయ్యారనీ తెలిపారు. నారాయణపేట జిల్లాలో అంతర్గత భద్రత పరిరక్షణ విధుల్లో కానిస్టేబుల్ రాజారెడ్డి 2005 సంవత్సరంలో వీర మరణం పొందారనీ అన్నారు. వారి కుటుంబ సభ్యులకు పోలీసు అధికారులు అండగా ఉంటారని తెలిపారు. పోలీస్ ల త్యాగని రతిని నిరంతరం మననం చేసుకోవాల్సిన అవసరం ఉన్నదని ఎస్పీ పేర్కొన్నారు. అనంతరం జిల్లా పోలీసులు జిల్లా పోలీస్ కార్యాలయం నుండి సావర్కర్ చౌరస్తా మీదుగా సత్యనారాయణ చౌరస్తా నుండి జిల్లా పోలీస్ కార్యాలయం వరకు జోహార్ పోలీస్ అమరవీరులకు జోహార్ జోహార్ అంటూ వారికి నివాళులర్పిస్తూ జిల్లా కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్ర మంలో అదనపు ఎస్పీ రియాజ్, డీఎస్పీ ఎన్ లింగయ్య, పరేడ్ కమాండర్ ఆర్ ఐ నరసింహ, సిఐలు శివశంకర్, రామ్ లాల్,రాజేందర్ రెడ్డి, సైదులు, ఎస్.ఐ లు వెంకటేశ్వర్లు, నరేష్, ఎస్ ఎం నవీద్, బాలరాజు, భాగ్యలక్ష్మి రెడ్డి, రమేష్, సునిత, అశోక్ బాబు, ఆర్ ఎస్సై లు శివశంకర్ శిరీష, మద్దయ్య శ్వేత, ఆర్ముడు రిజర్వు పోలీస్ సిబ్బంది తదిరులు పాల్గొన్నారు.

# శాంతియుత సమాజమే పోలీసులు లక్ష్యం: జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్

**జగిత్యాల, అక్టోబర్21,(మన సాక్షి)**



విధి నిర్వహణలో, దేశ రక్షణ కోసం ప్రాణాలు కోల్పోయిన పోలీస్ అమరవీరుల సంస్మరణ పోలీస్ ఫ్లాగ్ డే ను జిల్లా లో ఘనంగా నిర్వహించారు. పోలీసు ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన అమరవీరుల స్తూపం వద్ద జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ , ఎస్పీ అశోక్ కుమార్, పోలీస్ అధికారులు, అమరవీరుల కుటుంబ సభ్యులతో కలిసి నివాళులర్పించారు. అనంతరం సాయుధ పోలీసులు"శోక్ శ్రస్త్" చేసి మరణించిన పోలీసు అమరవీరులకు పోలీసు అధికారులు,సిబ్బంది అమరవీరుల కుటుంబ సభ్యులు రెండు నిమిషాలు మౌనం పాటించి గత ఏడాది నుండి ఇప్పటి వరకు దేశంలో విధి నిర్వహణలో మరణించిన పోలీస్ అమరవీరుల పేర్లను చదివి వినిపించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ ఈ సమాజం కోరుకునేది శాంతి, స్థిరత్వం,అభివృద్ధి.పోలీస్ శాఖ వారి త్యాగాల ద్వారా ఎన్నో దశాబ్దాలుగా సమాజం లో ప్రతి ఒక్కరికి రక్షణ కల్పిస్తూ , సామాజిక రుగ్మతలను పారద్రోలడం వరకు పోలీసు వ్యవస్థ ఎల్లప్పుడూ కార్యదీక్షతో ,సేవాతత్పరత తో పని చేస్తుందన్నారు.విధి నిర్వహణలో ప్రాణాలర్పించి అమరవీరులైన పోలీసుల త్యాగాలు వెల కట్టలేనివి వారి త్యాగాలను గుర్తు చేసుకుంటూ ప్రభుత్వం క్రమం తప్పకుండా ప్రతి ఏటా అక్టోబరు 21న పోలీసు అమరవీరుల సంస్మరణార్థం పోలీస్ ఫ్లాగ్ డే ను ఘనంగా నిర్వహిస్తోంది.

అమర వీరులు అయిన పోలీసుల యొక్క త్యాగాలను గుర్తు చేసుకుంటూ అక్టోబర్ 21 నుండి అక్టోబర్ 31వ వరకు సంస్మరణ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. రాష్ట్ర డిజిపి ఆదేశాల మేరకు జిల్లాలో ఉన్న అన్ని పోలీసు స్టేషన్ల లో పోలీసు అమరవీరుల సంస్మరణ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది.ఇందులో భాగంగా ఈరోజు నుండి 31 తేదీ వరకు రక్తదాన శిబిరాలు,సైకిల్ ర్యాలీ,క్యాండిల్ ర్యాలీ,టు కె రన్, ఓపెన్ హౌస్, వ్యాసరచన పోటీలు,ఫోటో,వీడియో పోటీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ మాట్లాడుతూ పోలీసు అమరుల త్యాగం భావితరాలకు స్ఫూర్తిగా నిలుస్తుందని చెప్పారు.

ప్రజావసరాల కోసం, సంరక్షణ కోసం ఏర్పడ్డ వ్యవస్థ పోలీస్ వ్యవస్థ అన్నారు.శాంతిభద్రతల పరిరక్షణ తో పాటు దేశ అంతర్గత భద్రత ప్రజల రక్షణ, ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ ఇలా ప్రతి సందర్భాల్లోనూ పోలీస్ వ్యవస్థ చాలా కీలకంగా పని చేస్తుందన్నారు. శాంతిభద్రతలు సక్రమంగా ఉంటే మారుమూల గ్రామాలకు కూడా అభివృద్ధి సాధ్యమవుతుందని కలెక్టర్ తెలిపారు. అక్టోబర్ 21 నుంచి అక్టోబర్ 31 వరకు ప్రజలకు పోలీసులు మరింత చేరువయ్యేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నారని , ఇది అభినందనీయమని కలెక్టర్ అన్నారు. విధి నిర్వహణలో అమరులైనటువంటి వారికి వారి కుటుంబ సభ్యులకు సహాయ సహకారాలు అందిస్తూనే వారికి ఎల్లప్పుడూ సపోర్టుగా పోలీస్ ఆఫీసర్స్ కావచ్చు జిల్లా అడ్మినిస్ట్రేటివ్ ఎల్లప్పుడూ ఉంటుందని అన్నారు.

ఇట్టి కార్యక్రమానికి హాజరైన అమరవీరుల కుటుంబాల సభ్యులతో మాట్లాడి వారి కుటుంబ పరిస్థితులు వారి యొక్క సమస్యలను అడిగి వారు చెప్పిన సమస్యలను సాధ్యమైన%శీ%త తొందరగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చి అమరవీరుల కుటుంబాలకు జ్ఞాపికలను అందించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో డిఎస్పి లు వెంకటరమణ, వెంకటరమణ, రఘు చంధర్, రాములు , రిజర్వ్ ఇన్స్పెక్టర్లు లు కిరణ్ కుమార్ ,వేణు, సైదులు మరియు సి.ఐ లు ఎస్.ఐ లు, పోలీస్ అమర వీరుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# పోలీస్ అమరవీరుల త్యాగాలు మరువలేనివి

**నల్గొండ, అక్టోబర్21, మనసాక్షి**



అక్టోబర్ 21 అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా వారి త్యాగాలను గుర్తు చేసుకుంటూ నేడు జిల్లా పోలీస్ కార్యాలయంలో అమరవీరుల కుటుంబ సభ్యులతో ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ,జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ హాజరై అమర వీరుల స్తూపం వద్ద అమరవీరుల కుటుంబ సభ్యులు,పోలీస్ అధికారులతో పుష్పగుచ్ఛాలతో నివాళలర్పించిన అనంతరం అమరవీరుల కుటుంబాలకు పరామర్శించి వారి సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పోలీస్ శాఖ దేశంలోనే శాంతి భద్రతల పరిరక్షణకు,ప్రజా రక్షణకు విది నిర్వహణలో తమ ప్రాణాలను లెక్క చేయకుండా సమర్ధవంతంగా విధులు నిర్వర్తిస్తున్నారని అన్నారు.ప్రాణ త్యాగాలతో పాటు ఎటువంటి సెలవలు లేకుండా ప్రజల రక్షణే ద్వేయంగా పని చేయడం చాలా గొప్ప విషయం అని అన్నారు.ఇప్పటి వరకు దేశ వ్యాప్తంగా ఎందరో అమరులయ్యారని వారి త్యాగాలు మరవలేనివి అన్నారు. అమరవీరుల కుటుంబ సభ్యులకు కారుణ్య నియామకాలు రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన అనుమతులు ఇవ్వడం జరిగిందనీ,ఇప్పటి వరకు పోలీస్ శాఖతో సమన్వయం చేసుకుంటూ నాలుగు ఖాళీలను గుర్తించడం జరిగిందని తెలిపారు.పోలీస్ అమరవీరుల స్మృతి ఎల్లప్పుడు గుర్తు చేసుకుంటూ వారి కుటుంబాలకు ఎల్లప్పుడూ జిల్లా ప్రభుత్వ యంత్రాంగం అండగా ఉంటామని తెలిపారు. జిల్లా యస్.పి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం శాంతి భద్రతల పరిరక్షణకు విది నిర్వహణలో ఎంతో మంది అమారులవుతున్నారనీ, వారి త్యాగాలను గుర్తు చేసుకుంటూ అక్టోబర్ 21 అమరవీరుల స్మారక దినోత్సవంగా జరుపుకుంటున్నామని తెలిపారు. ఈ సంవత్సరం దేశ వ్యాప్తంగా విది నిర్వహణలో సంఘ విద్రోహ శక్తులతో పోరాడి 191 మంది పోలీసులు అమరులైనారనీ, వారిలో మన తెలంగాణ రాష్ట్రంలో ఐదుగురు ఉన్నారని తెలిపారు.ఎందరో పోలీస్ సిబ్బంది తమ అమూల్యమైన ప్రాణాలను లెక్కచేయకుండా విధి నిర్వాహణలో వారి ప్రాణాలను త్యాగం చేయడం జరిగిందని అన్నారు. వారి త్యాగం వలనే నేడు శాంతియుత వాతవరణం నెలకొన్నదని, ప్రజలు కూడా శాంతి యుతంగా ఉంటున్నారని, వారి త్యాగాలు మరవలేనివి అన్నారు. పోలీసులు శాంతి భద్రత పరిరక్షణ లో నిత్యం పోరాటం చేస్తున్నారని, మన జిల్లా లో ఇప్పటి వరకు 15 మంది విది నిర్వహణ అమరులైనారని అమరవీరులైన కుటుంబ సభ్యులకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుంది అని అన్నారు.ఈ పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం అక్టోబర్ 21%ర్% (పోలీస్ ఫ్లాగ్ డే) ను పురస్కరించుకొని జిల్లా లో అన్ని పోలీస్ స్టేషన్ల పరిదిలో నేటి నుండి ఈ నెల 31వ తేది వరకు వివిధ కార్యక్రమాలు పోలీస్ ఓపెన్ హౌస్,మెగా రక్తదాన శిబిరాలు,షార్ట్ ఫిలిం, ఫోటోగ్రఫీ పోటీలు, విద్యార్థులకు వ్యాసరచన పోటీలు,సైకిల్ ర్యాలీ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ అమిత్ నారాయణ, అడిషనల్ ఎస్పి రమేష్, యస్.బి డీఎస్పీ మల్లారెడ్డి నల్లగొండ డిఎస్పీ శివరాం రెడ్డి,ఏ.ఆర్ డిఎస్పీ శ్రీనివాసులు, సిఐలు రాఘవ రావు, రాము,మహా లక్ష్మయ్య, రాజశేఖర్ రెడ్డి, రఘువీర్ రెడ్డి,శ్రీను నాయక్,సురేష్,చంద్ర శేఖర్ రెడ్డి,ఆర్.ఐ లు సంతోష్, శ్రీను, హరిబాబు,సూరప్ప నాయుడు,నరసింహ ఎస్.ఐలు, ఆర్.ఎస్.ఐలు,పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడు జయరాజు, పోలీస్ అమరవీరుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ఎస్పీని కలిసిన బిజెపి నాయకులు



**నారాయణపేట టౌన్, అక్టోబర్21 మనసాక్షి :-**

నారాయణపేట జిల్లా ఎస్పీగా వచ్చిన డాక్టర్ జి.వినీత్ ను మంగళవారం రాష్ట్ర బిజెపి సీనియర్ నేత,రాష్ట్ర క్రమశిక్షణా సంఘం సభ్యుడు నాగురావు నామాజి ,రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కి..రతంగ పాండు రెడ్డి మర్యాదపూర్వకంగా కలసి సన్మానించి దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.ఈసందర్భంగా జిల్లాలోని పలు అంశాలపై వారు ఎస్పీ తో చర్చించారు. వారితో పాటు బీజేపీ జిల్లా మాజీ అధ్యక్షుడు పగడాకుల శ్రీనివాసులు, జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మి శ్యామ్ సుందర్ గౌడ్,మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి రఘు రామయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# దీపావళి సంబరాలు



**మేడ్చల్ మల్కాజిగిరి , అక్టోబర్ 21 మనసాక్షి**

కాషా నగేష్ కురుమ కార్యాలయంలో దీపావళి సంబరాలు. ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ కురుమ సంఘం ప్రధాన కార్యదర్శి కాషా నగేష్ కార్యాలయంలో సోమవారం దీపావళి సందర్భంగా లక్ష్మీ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రసాదం వితరణ చేశారు. ఈ సందర్భంగా కాషా నగేష్ మాట్లాడుతూ రాముడు రావణాసురుడిని వధించి, చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా ఈ సంబరాలు నిర్వహిస్తారు. ప్రతి ఒక్కరు ఆ అమ్మవారి కృప వల్ల సుఖ సంతోషాలు ఉండాలని కోరుకుంటున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో కాషా మణికుమార్, నగేష్, శివకుమార్, నాగరాజు, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# తెగిపోయిన లో లెవెల్ వంతెన..
## మరమ్మతులు చేయించిన మార్కెట్ కమిటీ చైర్మన్.

**వెల్దండ, అక్టోబర్ 21, మన సాక్షి:**



వెల్దండ మండలంలో సిలోన్ బండ తండా గ్రామపంచాయతీ లో ఇటీవల కురిసిన వర్షాలకు లో లెవెల్ వంతెన (బ్రిడ్జి) పూర్తిగా ధ్వంసమై తండా వాసులకు రాకపోకలు స్తంభించిపోయాయి. ఈ విషయాన్ని సిలోన్ బండ తండా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కల్వకుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ వావిళ్ళ ఉమా సంజీవ్ కుమార్ యాదవ్ దృష్టికి తీసుకుపోగా.. వెంటనే స్పందించి రెండు గూనలు (గబీన్లు) ఏర్పాటు చేసి తన సొంత ఖర్చులతో మరమ్మతులు చేయించారు. అలాగే లో వోల్టేజ్ విద్యుత్ తో ఇబ్బందులు ఎదుర్కొంటున్న గ్రామస్తులకు 25 కెవి వోల్టేజ్ గల విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ను ఇప్పించారు . స్తంభించిపోయిన రాకపోకలకు తక్షణ మరమ్మతులు చేయించి దారి చూపాడని, లో వోల్టేజితో ఇబ్బంది పడుతున్న గ్రామానికి వెలుగులు నింపారని సిలోన్ బండ తండా వాసులు గ్రామస్తులు సంజీవ్ కుమార్ కి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాత్లవత్ రమేష్ తన సొంత ఖర్చులతో జెసిబి తో పని చేయించాడు. రమేష్ నాయక్, రామ్ లాల్ నాయక్, పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

# రైతులపై మాజీ సర్పంచ్ ఔదార్యం

**అందోలు, అక్టోబర్ 21, మనసాక్షి:**



వరి పంటను కోయడానికి ఉపయోగించే మిషన్లు గంటకు రూ.2200 చొప్పున తీసుకోవడంతో రైతులపై భారం పడుతుందని, మరోవైపు పత్తి పంట పూర్తిగా దెబ్బతినడంతో రైతన్న కష్టాన్ని, ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని స్వయంగా రైతు అయిన అల్మాయిపేట మాజీ సర్పంచ్ రవిశంకర్ రూ.1500 కే గంటకు వరి పంటను కోయడానికి ముందుకు వచ్చారు. రూ.700 తగ్గించి వరి కోతమిషన్‌ను అందుబాటులోకి తేనున్నట్లు తెలిపారు. కష్టాల్లో ఉన్న రైతులకు అండగా ఉండాలన్న ఉద్దేశంతోనే రెండు కోత మిషన్లను అందుబాటులో ఉంచుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగపరచుకోవాలని, అవసరం ఉన్న వారు రవిశంకర్ ఫోన్ నం.9618681667, చాకలి మల్లేశం:994873762లకు ఫోన్ చేయాలని కోరారు. ప్రజలకు సేవచేయాలని సదుద్దేశంతో ఈ కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు.

# పోలీసు అమరవీరుల ప్రాణ త్యాగాలు చిరస్మరణీయం: బెల్లంపల్లి ఏసిపి రవి కుమార్

**మందమర్రి రూరల్, 21అక్టోబర్, మానసాక్షి :**



శాంతి భద్రతల పరిరక్షణకై తమ ప్రాణాలను తృణప్రాయంగా అర్పించిన పోలీస్ అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయమని బెల్లంపల్లి ఏసిపి రవి కుమార్ కొనియాడారు. మంచిర్యాల జిల్లా, మందమర్రి పోలీస్ స్టేషన్ ఆవరణలోని అమరవీరుల స్తూపం వద్ద మంగళవారం (నాడు పోలీసు అమరవీరుల సంస్మరణ దినం (ఫ్లాగ్ డే)ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసిపి రవి కుమార్ పోలీస్ అధికారులతో కలసి అమరవీరుల స్తూపం వద్ద నివాళులర్పించి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం, సాయుధ పోలీసులు “శోక్ శ్రస్త్” నిర్వహించి మరణించిన పోలీసు అమరవీరులకు నివాళు లర్పించారు. పోలీస్ అధికారులు, సిబ్బంది రెండు నిమిషాలు మౌనం పాటించారు.ఏసిపి రవి కుమార్ మాట్లాడుతూ. పోలీసు అమరవీరుల త్యాగఫలం వల్లే గతం కంటే ప్రస్తుత పరిస్థితి మెరుగ్గా ఉందని, వారి త్యాగనిరతిని నిరంతరం మననం చేసుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. అమరవీరులు అందించిన స్ఫూర్తితోనే ప్రజల భద్రత, రక్షణ చర్యల్లో భాగంగా శాంతి భద్రతల పరిరక్షణకు ముందుకు సాగుతున్నామని పేర్కొన్నారు. దేశ సరిహద్దుల్లోని ఆక్సాయ్ చిన్ ప్రాంతంలో పహారా కాస్తున్న 10 మంది సిఆర్పిఎఫ్ పోలీసులను 1959లో ఇదే రోజున చైనా సైనికులు హతమార్చారని, వారి త్యాగాలను స్మరిస్తూ అక్టోబర్ 21న పోలీసు అమరవీరుల దినం జరుపుకుంటున్నామని వివరించారు. విధి నిర్వహణలో ఎన్నో జటిలమైన సవాళ్లు ఎదురవుతున్నా, వాటిని అధిగమిస్తూ ముందుకు సాగుతున్నామని స్పష్టం చేశారు. అమరుల త్యాగాలను స్మరించుకోవాల్సిన బాధ్యత అన్ని వర్గాల ప్రజలపై ఉందని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మందమర్రి సిఐ శశిధర్ రెడ్డి, బెల్లంపల్లి రూరల్ సిఐ హనుక్, బెల్లంపల్లి టౌన్ సిఐ శ్రీనివాస్, తాండూరు సిఐ దేవయ్య, సబ్ డివిజన్ ఎస్సైలు, మందమర్రి సర్కిల్ సిబ్బంది పాల్గొన్నారు.

# పోలీసుల త్యాగాలు ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకం

**గోదావరిఖని అక్టోబర్ 21 మన సాక్షి**



శాంతి భద్రతల పరిరక్షణకై ప్రాణత్యాగాలు త్యాగం, సేవకు నిజమైన ప్రతీకలు పోలీసులు. శాంతిభద్రతల పరిరక్షణలో ఎన్నో సవాళ్లను ఎదుర్కుంటూ ముందుకు వెళ్లే యోధులు. విధినిర్వహణలో అమరులైన పోలీసుల త్యాగాలు ప్రతి ఒక్కరికీ స ్ఫూ ర్తి దా య ం క వ ం ని రామగుండం పోలీస్ కమిషనర్ తెలిపారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో అమరవీరుల స్థూపం వద్ద పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని (ఫ్లాగ్ డే)ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గత ఏడాది నుండి ఇప్పటి వరకు దేశంలో విధినిర్వహణలో మరణించిన 191 మంది పోలీస్ అమరవీరుల పేర్లను అడిషనల్ డీసీపీ అడ్మిన్ శ్రీనివాస్ చదివి వినిపించారు. అనంతరం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గోన్న రామగుండం పోలీస్ కమిషనర్ తో పాటు మంచిర్యాల జిల్లాల కలెక్టర్ కుమార్ దీపక్ పెద్దపల్లి డిసిపి కరుణాకర్, ఆర్ జి వన్ జి ఎం లలిత్ కుమార్, ఎన్టీపీసీ , ఆర్.ఎఫ్ సి.ఎల్ అధికారులు ఏ.సి.పిలు, ఇన్స్పెక్టర్లు, ఆర్.ఐలు ఎస్ ఐ లు, ఆర్ ఎస్ ఐ లు పోలీస్ అమరవీరుల కుటుంబ సభ్యులు, ఇతర పోలీస్ సిబ్బంది పోలీస్ అమరవీరుల స్థూపం వద్ద పుష్పాగుచ్చాలు వుంచి నివాళులు అర్పించిన పిదప, ఆర్.ఐ మల్లేశం సారధ్యంలో సాయుధ పోలీసులు శోక్ శ్రస్త్ చేసి మరణించిన పోలీసు అమరవీరులకు పోలీసు అధికారులు, సిబ్బంది, అమరవీరుల కుటుంబ సభ్యులు రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రజల సేవకోసం తమ ప్రాణాలను అర్పించిన పోలీసులు మహనుభావులని, పోలీసు అమరవీరుల చూపిన మార్గదర్శకాన్ని అనుసరిస్తూ, ప్రజల శ్రేయస్సు కొరకు పాటుపడాలని, ప్రజల్లో మంచి పేరు రావాలంటే చిత్తశుద్ధి, నితీ, నీజాయితీతో పనిచేయాల్సి వుంటుందని పోలీసు అమరవీరుల త్యాగాలను మరువలేమని, వారు ఎల్లప్పుడు మన గుండెల్లోనే వుంటారని, వారు మన మధ్య లేనకున్నా మనం వారిని స్మరిస్తునే వుంటామని, అసువులు బాసిన అమరవీరుల కుటుంబాలను కాపాడుకోవల్సిన భాధ్యత మనందరిపై వుందని, వారికి ఎలాంటి సమస్య వున్న వారికి పోలీస్ విభాగం తరుపున పూర్తి సహకారం అందజేయడం జరుగుతుందని పోలీస్ కమిషనర్ తెలిపారు. అనంతరం పోలీస్ కమిషనరేట్ కార్యాలయం లో అమరవీరుల కుటుంబ సభ్యులకు అందించారు. అమరవీరుల కుటుంబ సభ్యులకు ఎల్లప్పుడూ పోలీస్ అండగా ఉంటుందని ఏదైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకువచ్చినట్లైతే సంబందించిన ప్రభుత్వ శాఖ అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ శ్రీనివాస్, పెద్దపల్లి డిసిపి కరుణాకర్, గోదావరిఖని ఏ సి పి ఎం రమేష్, మంచిర్యాల ఏసిపి ఆర్ ప్రకాష్, ట్రాఫిక్ ఏసిపి శ్రీనివాస్, ఎవో శ్రీనివాస్, రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ఇన్స్పెక్టర్లు, వివిధ వింగ్స్ ఇన్స్పెక్టర్లు ఎస్సైలు ఆర్ఐలు ఆర్ఎస్ఐలు సిపిఓ సిబ్బంది స్పెషల్ పార్టీ ఏఆర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# పోలీసు అమరుల త్యాగాలు వెలకట్టలేనివి

**నిజామాబాద్,ప్రతినిధి అక్టోబర్ 21 (మన సాక్షి):**



శాంతి భద్రతల పరిరక్షణ కోసం అహర్నిశలు శ్రమించి ప్రాణాలు అర్పించిన పోలీసు అమరవీరుల త్యాగాలు వెలకట్టలేనివని, సమాజం ఎల్లప్పుడూ వారికి రుణపడి ఉంటుందని మల్టీ జోన్స్ ఐ.జీ ఎస్. చంద్రశేఖర్ రెడ్డి, కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి, పోలీసు కమిషనర్ పి. సాయి చైతన్య చెప్పారు. విధి నిర్వహణలో భాగంగా సంఘ విద్రోహ శక్తులతో పోరాడుతూ వీరమరణం పొందిన పోలీసు అధికారులను స్మరించుకోవడం, వారి కుటుంబాల త్యాగాలను గౌరవించడం ప్రతి ఒక్కరి కర్తవ్యమని వారు పేర్కొన్నారు.జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో నిర్వహించిన పోలీసు అమరుల సంస్మరణ దినోత్సవం కార్యక్రమంలో ఐ.జీ చంద్రశేఖర్ రెడ్డి, కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. కమిషనర్ సాయి చైతన్యతో కలిసి అమరవీరుల స్థూపం వద్ద పుష్పగుచ్ఛాలు సమర్పించి, రెండు నిమిషాల మౌనం పాటించారు.ఈ సందర్భంగా ఐ.జీ చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, పోలీసులు నిరంతరం శాంతిభద్రతల పరిరక్షణలో నిమగ్నమై ఉంటారని, అనేక సవాళ్లను ధైర్యంగా ఎదుర్కొంటారని తెలిపారు. ఇటీవల నిజామాబాద్‌లో అసాంఘిక శక్తుల దాడిలో వీరమరణం పొందిన పోలీసు ఉద్యోగి ప్రమోద్‌కుమార్ త్యాగాన్ని స్మరించారు. అమరుల స్ఫూర్తితో పోలీసు సిబ్బంది మరింత బాధ్యతాయుతంగా పనిచేయాలని పిలుపునిచ్చారు.కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ, ప్రజలకు సంక్షేమ ఫలాలు సమర్థవంతంగా చేరాలంటే శాంతిభద్రతలు బలంగా నెలకొని ఉండాలన్నారు. విపత్తులు, పండుగలు, వీఐపీలు పర్యటనలు వంటి అన్ని సందర్భాల్లో ముందువరుసలో సాయం అందించే పోలీసుల సేవలు అనన్యసామాన్యమని అభినందించారు. ఆధునిక సాంకేతికతను వినియోగిస్తూ నేరాలను అతి తక్కువ సమయంలో ఛేదిస్తున్న పోలీసుల సాంకేతిక నైపుణ్యాన్ని ప్రశంసించారు.పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య మాట్లాడుతూ, ఈ ఏడాది దేశవ్యాప్తంగా 191 మంది పోలీసులు విధి నిర్వహణలో అమరులయ్యారని, నిజామాబాద్ కమిషనరేట్ పరిధిలో 1986 నుంచి ఇప్పటివరకు 18 మంది పోలీసు సిబ్బంది ప్రాణాలు అర్పించారని తెలిపారు. అమరుల కుటుంబాలకు పోలీసు శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.ఈ సందర్భంగా విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించిన పోలీసు అమరుల కుటుంబ సభ్యులకు జ్ఞాపికలు అందజేశారు. కార్యక్రమంలో అదనపు డీసీపీ (అడ్మిన్) బస్వారెడ్డి, అదనపు డీసీపీ (ఏఆర్) రామ్ చందర్ రావు, నిజామాబాద్, ఆర్మూర్, బోధన్, సిసిఎస్, ట్రాఫిక్, సిటిసి ఏసీపీలు, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్, సీఐలు, ఎస్ఐలు, పోలీసు సిబ్బంది, అమరవీరుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.




# రేణూ డెసిషన్ వెనుక రీజనేంటి?

ఒకప్పుడు హీరోయిన్ గా రాణించిన రేణూ దేశాయ్, పవన్ కళ్యాణ్ ను ప్రేమించి పెళ్లి చేసుకుని ఇద్దరు పిల్లలు పుట్టాక ఆయన్నుంచి విడాకులు తీసుకున్న సంగతి తెలిసిందే. పవన్ తో విడాకుల తర్వాత పూణెలో సెటిల్ అయిన రేణూ, ఎప్పుడూ ఏదొక విషయంతో వార్తల్లో నిలుస్తూనే ఉంటారు. గత కొంతకాలంగా యాక్టింగ్ కు దూరంగా ఉంటూ వస్తున్న రేణూ, మొన్నా మధ్య రవితేజ హీరోగా వచ్చిన టైగర్ నాగేశ్వరరావు మూవీలో కనిపించి ఆడియన్స్ ను అలరించిన విషయం తెలిసిందే.టైగర్ నాగేశ్వరరావు చేస్తున్నప్పుడు తనపై ఎన్నో విమర్శలు వచ్చాయని, ఎక్కడ చూసినా తానే కనిపిస్తున్నానని, ఎలాంటి సినిమాల్లోనైనా నటిస్తానని అన్నారు. కానీ టైగర్ నాగేశ్వరరావు వచ్చి రెండేళ్లవుతుంది, అప్పట్నుంచి తాను మళ్లీ స్క్రీన్ పై కనిపించలేదని, గతంలో తనను విమర్శించిన వారెవరూ తనకు క్షమాపణలు చెప్పలేదని, మాట్లాడేవాళ్లు ఎలాగైనా మాట్లాడతారని, అందుకే తాను వాటిని పట్టించుకోనని, యాక్టింగ్ పై ఉన్న ఇష్టం వల్లే తాను ఆ సినిమా చేశానని, కానీ యాక్టింగే తన టార్గెట్ కాదని, ఒకవేళ యాక్టింగే తన టార్గెట్ అయితే తాను హీరోయిన్ అయినప్పటి నుంచి ఇప్పటివరకు సినిమాలు చేస్తూనే ఉండేదాన్నని, దాంతో తనకెంతో మంచి పేరు వచ్చుండేదని ఆమె పేర్కొన్నారు.పవన్ నుంచి విడిపోయాక రేణూ పిల్లలతోనే ఉంటుంది తప్పించి మరో పెళ్లి చేసుకోలేదు. అందరిలానే తనక్కూడా ఓ తోడు కావాలని భావించిన రేణూ కరోనా టైమ్ లో ఓ వ్యక్తితో నిశ్చితార్థం కూడా చేసుకున్నారు. కానీ పవన్ ఫ్యాన్స్ దాటికి తట్టుకోలేక ఆమె తన ఎంగేజ్‌మెంట్ ను కూడా క్యాన్సిల్ చేసుకున్నానని ఎన్నో సార్లు చెప్పుకొచ్చారు. ఎంగేజ్‌మెంట్ ను క్యాన్సిల్ చేసుకున్నప్పటికీ తనకు రెండో పెళ్లి ఆలోచన ఉందని రేణూ పలుసార్లు చెప్పారు.అలాంటి రేణు తాజాగా చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతున్నాయి. తాను ఒక సంవత్సరం మాత్రమే ఇలా ఉంటానని, ఆ తర్వాత సన్యాసం తీసుకుని ఆశ్రమానికి వెళ్లే అవకాశాలున్నాయని హింట్ ఇచ్చారు రేణూ. అయితే రేణూ సన్యాసం తీసుకోవాలని ఎందుకు అనుకుంటున్నారనే విషయాన్ని మాత్రం బయటపెట్టలేదు.

# శ్రీలీల లేడీ ఓరియేంటెడ్ అతడితోనా?

తెలుగు అమ్మాయి శ్రీలీల రూటు మార్చిందా? భవిష్యత్ కెరీర్ ని పక్కాగా ప్లాన్ చేసుకుంటుందా? అంటే సన్నివేశం అలాగే కనిపిస్తోంది.తెలుగు అమ్మాయి శ్రీలీల రూటు మార్చిందా? భవిష్యత్ కెరీర్ ని పక్కాగా ప్లాన్ చేసుకుంటుందా? అంటే సన్నివేశం అలాగే కనిపిస్తోంది. నిన్న మొన్నటి వరకూ తెలుగు సినిమాలతో బిజీగా ఉన్న అమ్మడు ఒక్కసారిగా వాటిని పక్కన బెట్టిన వైనం తెలిసిందే. టాలీవుడ్ కంటే పరభాషలకే అమ్మడు పెద్ద పీట వేసింది. ఈ క్రమంలోనే బాలీవుడ్ కి వెళ్లింది. టాలీవుడ్ లో అగ్ర హీరోలతో అవకాశాల కన్నా బాలీవుడ్ లో కుర్ర హీరోలు ఉత్తమం అనుకుని ప్రయాణాన్ని ముందుకు తీసుకెళ్తుంది. ఇప్పటికే అక్కడ రెండు..మూడు సినిమాలు కమిట్ అయిన సంగతి తెలిసిందే.అలాగే కన్నడ, తమిళ చిత్ర దర్శక, నిర్మాతలకు సొగసరి రెగ్యులర్ గా టచ్ లో ఉంటుంది. తెలుగు దర్శక, నిర్మాతలు తనకు టచ్ లో ఉన్నా? శ్రీలీల మాత్రం ఇతర భాషలకు టచ్ లో ఉండటం ఇంట్రెస్టింగ్. ఇటీవలే ఓ లేడీ ఓరియేంటెడ్ సినిమా చేస్తున్నట్లు కూడా ప్రకటించింది. కానీ వాస్తవానికి శ్రీలీలకు ఇంకా సోలోగా సత్తా చాటే స్టామినా లేదు. హీరోయిన్ గా ఇప్పుడిప్పుడే ఎదుగుతోంది. ఇంకా స్టార్ హీరోయిన్ల జాబితాలో చేరలేదు. అయినా సరే ఆ ఇమేజ్ తో సంబంధం లేకుండా లేడీ ఓరియేంటెడ్ చిత్రాలకు ఒకే చెప్పింది? అంటే శ్రీలీల ఆలోచనలు ఎలా ఉన్నాయి? అన్నది అర్దం పడుతుంది.తనకు తానుగా స్వయంగా ఎదిగే ఆలోచన తనలో కనిపిస్తోంది. కేవలం స్టార్ హీరోల సరసన నటిస్తే వచ్చే ఇమేజ్ తో పని లేకుండా తనకు తానుగా సోలోగా ఎదగాలి అన్న తపన అమ్మడిలో కనిపిస్తోంది. ఈ నేపథ్యంలో ఉమెన్ సెంట్రి క్ చిత్రాన్ని లాక్ చేసింది. అయితే ఈ సినిమాకు దర్శకుడు ఎవరు? అన్నది ఇంత వరకూ క్లారిటీ లేదు. ఈ నేపథ్యంలో ఆ బాధ్యతలు తమిళ డైరెక్టర్ మిలింద్ రాజ్ తీసుకున్నట్లు వార్తలొస్తున్నాయి. గతంలో ఇతడు %-%కాదల్ టూ కల్యాణం%-, -%అవల్%-, -%నెట్రికన్%- ,-% ది విలేజ్%-% లాంటి చిత్రాలు డైరెక్ట్ చేసాడు. డైరెక్టర్ గా ఈ సినిమాలకు అతడికి మంచి పేరు తీసుకొచ్చాయి.అందులో %-%ది విలేజ్ %-%అన్నది హారర్ చిత్రం. మంచి విజయం సాధించింది. మిగతా మూడు వేర్వేరు జానర్ చిత్రాలు. వాటి రిలీజ్ తర్వాత డైరెక్టర్ గా మాత్రం మిలింద్ బిజీ కాలేదు. పదేళ్ల కెరీర్ లో నాలుగు సినిమాలకే పరిమిత మయ్యారు. అలాంటి డైరెక్టర్ని శ్రీలీల తెరపైకి తీసుకు రావడం విశేషం. ఈ నేపథ్యంలో మిలింద్- శ్రీలీల కాంబినేషన్ లో వచ్చేది హారర్ థ్రిల్లర్ చిత్రమా? లేక మరో జానరా? అన్నది ఆసక్తికరంగా మారింది. ప్రస్తుతం ప్రాజెక్ట్ డిస్కషన్ స్టేజ్ లో ఉందని మాత్రమే శ్రీలీల తెలిపింది. డైరెక్టర్ ఎవరు? అన్నది కూడా అధికారికంగా ప్రకటించలేదు. దీనిపై త్వరలోనే క్లారిటీ వచ్చే అవకాశం ఉంది.



# శృతి మించుతున్న సోషల్ మీడియా







హీరోయిన్ల పెళ్లిళ్లపై అసత్య ప్రచారాలు సోషల్ మీడియ ఆప్రచారంతో ఒక్కోసారి సినీతారల జీవితాలు ప్రమాదంలో పడుతుంటాయి. ముఖ్యంగా పెళ్లి విషయంలో ఇది ఎతంగానో వారి వ్యక్తిగత జీవితాన్ని ప్రభావితం చేస్తుంది. ఇదేదీ పట్టించుకోకుండా విమర్శకులకు దీనిని ఎంజాయ్ చేస్తున్నారు. సామాజిక మాధ్యమాల తీరు కారణంగా ఇప్పుడు హీరోయిన్లు అనేక సమస్యలు ఎదుర్కొంటు న్నారు. సత్యమిది. ప్రజలను ఎక్కువగా ఆకర్షించేవి సినిమాలు, రాజకీయాలు. సామాజిక మాధ్యమాల వేదికగా వీటిపై చర్చకు అడ్డూ, అదుపు ఉండదు. చాలావరకూ సినిమా హీరోలు, హీరోయిన్లు వీటి గురించి పెద్దగా పట్టించుకోరు. ఎవరి సినిమాల్లో వాళ్లు బిజీగా ఉంటే, జనాలు మాత్రం వాళ్ల పెళ్లిళ్లు, హనీమూన్‌లు, వారి బిడ్డల నామకరణాలతో ఊపిరి సలపని అప్‌డేట్స్‌తో బిజీగా ఉంటున్నారు. ఓ రకంగా తమ సరదా తీర్చుకోవడం తప్ప నిజానిజాలకు ప్రాధాన్యం ఇవ్వడం లేదు.

గత కొన్నేళ్లుగా ఇవీ శ్రుతి మించిపోతున్నాయి. అందుకే పలువురు తారలు గట్టిగానే బదులిస్తున్నారు. పెళ్లికాని అగ్ర కథానాయికల్లో త్రిష ఒకరు. దీంతో త్రిష పెళ్లి ఎప్పుడూ హాట్ టాపికే. ఈ క్రమంలో ఇటీవల ఆమె పెళ్లి వార్తలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. దీంతో త్రిష కాస్త ఘాటుగానే స్పందించారు. 'నాకోసం నా జీవితాన్ని ప్లాన్ చేస్తున్న వాళ్లను నేను ప్రేమిస్తా. హనీమూన్ షెడ్యూల్ కూడా చెబుతారేమోనని వేచి చూస్తున్నా' అంటూ వ్యంగ్యంగా పేర్కొన్నారు. ఇక పెళ్లయిన హీరోయిన్ గురించి అయితే, ఆమె గర్భిణి అంటూ పోస్టులు పెట్టి, నానా హంగామా సృష్టిస్తుంటారు. ఇలాంటి వ్యాఖ్యలే మరోసారి ఆమె చెవిన పడటంతో సోనాక్షి తనదైన శైలిలో కౌంటర్ ఇచ్చారు. 16నెలలకు పైగా గర్భిణిగా ఉండటం వరల్డ్ రికార్డు ఉదర భాగంపై చెయ్యి వేసి ఫొటో దిగినందుకు ఇలాంటి వదంతులు సృష్టించారు. వాటికి మా సమాధానం ఇదే' అంటూ ఈ ఫొటోను పంచుకున్నారు. తెలుగు హీరోయిన్ అంజలిది అదే పరిస్థితి.

# అఫిషియల్... రష్మిక సినిమాలో పుష్ప స్టార్



పుష్ప సినిమాలో కీలక పాత్రలో నటించిన స్టార్ నటుడు తారక్ పొన్నప్ప మరో క్రేజీ ప్రాజెక్ట్‌లో భాగం అయ్యాడు. ఈ మధ్య కాలంలో ఈయన విలనిజంకు ప్రేక్షకులు ఫిదా అవుతున్నారు. అందుకే కన్నడ సినిమాలతో పాటు తెలుగులో వరుస ఆఫర్లను దక్కించుకుంటున్నాడు. కేజీఎఫ్ సినిమాతో నటుడిగా గుర్తింపు దక్కించుకున్న పొన్నప్ప నుంచి ముందు ముందు మరిన్ని సినిమాలు రాబోతున్నాయి. దీపావళి సందర్భంగా తాను నటించబోతున్న కొత్త సినిమాను పొన్నప్ప అధికారికంగా ప్రకటించాడు. ప్రస్తుతం ఈ పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఇది పొన్నప్ప నటించబోతున్న క్రేజీ ప్రాజెక్ట్‌గా చెప్పుకోవచ్చు.

ప్రస్తుతానికి ఈ సినిమా గురించి షూటింగ్ అప్‌డేట్ లేదు, కానీ తాను సినిమాలో నటిస్తున్నట్లుగా అధికారికంగా ప్రకటించడం ద్వారా పొన్నప్ప అందరి దృష్టిని ఆకర్షించాడు. రష్మిక మందన్న హీరోయిన్‌గా రవీంద్ర పుల్లె దర్శకత్వంలో రూపొందుతున్న మైసా సినిమా గురించి అధికారిక ప్రకటన వచ్చినప్పటి నుంచి అంచనాలు పెరుగుతూ వచ్చాయి. మైసా లో రష్మిక లుక్‌కి అంతా కూడా ఫిదా అయ్యారు. సినిమా షూటింగ్ ప్రారంభం అయిందని, త్వరలోనే సినిమాను ముగించబోతున్నట్లు వార్తలు వస్తున్నాయి. సినిమాపై ఉన్న అంచనాల నేపథ్యంలో చాలా స్పీడ్‌గా ఈ సినిమాను నిర్మిస్తున్నారు. కేవలం తెలుగు, హిందీ అని కాకుండా అన్ని భాషల్లోనూ ఈ సినిమా విడుదల కాబోతుంది. రష్మిక మందన్న నటిస్తున్న ఈ లేడీ ఓరియంటెడ్ యాక్షన్ థ్రిల్లర్‌ను పాన్ ఇండియా రేంజ్‌లో విడుదల చేయబోతున్నారు. అలాంటి పాన్ ఇండియా మూవీ లో రష్మిక మందనతో పాటు తారక్ పొన్నప్ప ముఖ్య పాత్రలో నటించడం ద్వారా కెరీర్ కి మంచి ఊపు దక్కినట్లు అవుతుందని ఇండస్ట్రీ వర్గాల వారు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.దేవర సినిమాలో తన నటనతో ఆకట్టుకున్న తారక్ పొన్నప్ప సినిమాల ఎంపిక విషయంలో ఆచితూచి వ్యవహరిస్తున్నాడని తెలుస్తోంది. ఈ మధ్య కాలంలో ఆయన విలన్‌గానే కాకుండా లీడ్ రోల్స్ లోనూ నటించేందుకు ఆఫర్లు వచ్చాయట. కానీ ఈ నటుడు కథల విషయంలో చాలా జాగ్రత్తలు తీసుకుంటున్న కారణంగా ఆ సినిమాలను చేయలేదని తెలుస్తోంది. ఇప్పుడు రష్మిక మందన్న మైసా సినిమాలో నటించడం వల్ల తన స్టార్‌డంను ఈ నటుడు మరింతగా పెంచుకోవడం ఖాయం అనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. అన్‌ఫార్ములా ఫిల్మ్ బ్యానర్‌లో రూపొందుతున్న ఈ సినిమాకు జేక్స్ బెజోయ్ సంగీతాన్ని అందిస్తున్నారు. మరిన్ని సినిమా ఆఫర్లు ఈ సినిమా తర్వాత వస్తాయనే ధీమాను ఈ నటుడు సన్నిహితుల వద్ద చెబుతున్నాడని తెలుస్తోంది.రష్మిక మందన్న నేడు థామా సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన విషయం తెల్సిందే. సినిమాకు పాజిటివ్ రివ్యూలు వచ్చి, భారీ వసూళ్లు నమోదు అవుతే వెంటనే మైసా సినిమా పూర్తి చేసి వచ్చే ఏడాది సమ్మర్ వరకు ప్రేక్షకుల ముందుకు తీసుకు వచ్చే అవకాశాలు ఉన్నాయి. రష్మిక మందన్న పాన్ ఇండియా రేంజ్‌లో మరింత స్టార్‌డం దక్కించుకునే విధంగా ఈ సినిమా ఫలితం ఉంటుంది అని ఆమె అభిమానులు చాలా నమ్మకంగా ఉన్నారు.

# సుజీత్ -దానయ్యల మధ్య విభేదాలు పోస్ట్‌తో ఫుల్‌స్టాప్ పెట్టిన సుజీత్




బాక్సాఫీసు వద్ద సందడి చేసిన 'ఓజీ' సినిమా ఓటీటీ నెట్‌ఫ్లిక్స్‌లో ఈ నెల 23 నుంచి స్ట్రీమింగ్ కానున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో.. దర్శకుడు సుజీత్ సోషల్ మీడియాలో మంగళవారం పోస్టు చేసిన ఓ నోట్ వైరల్‌గా మారింది. 'ఓజీ' విషయంలో తనను నమ్మి, ఎంతగానో సపోర్ట్ చేశారంటూ నిర్మాత డీవీవీ దానయ్యకు కృతజ్ఞతలు తెలిపారు. ఓజీ' గురించి చాలామంది ఏదేదో మాట్లాడుతున్నారు. కానీ, సినిమాని ప్రారంభం నుంచి పూర్తయ్యే వరకూ ఏం అవసరమనేది కొందరు మాత్రమే అర్థం చేసుకుంటారు. నా నిర్మాత, టీమ్ ఇచ్చిన మద్దతు గురించి మాటల్లో చెప్పలేనని పేర్కొన్నారు. సుజీత్ సడెన్‌గా ఈ పోస్టు పెట్టడంపై నెట్టింట చర్చ జరుగుతోంది. నిర్మాత దానయ్య, సుజీత్‌కు నిర్మాణ పరంగా విభేదాలు తలెత్తాయని ఇటీవల రూమర్స్ వచ్చాయి. దానిపైనే ఆయన ఇలా రియాక్ట్ అయి ఉంటారని కొందరు అభిప్రాయపడుతున్నారు. 'ఓజీ' చిత్రీకరణ దశలోనే.. నాని హీరోగా సుజీత్ ఓ చిత్రాన్ని ప్రకటించిన సంగతి తెలిసిందే. 'ఓజీ' ప్రొడక్షన్ హౌస్ డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపైనే దాన్ని రూపొందిస్తున్నట్టు తెలిపారు. కానీ, నిహారిక ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై కొన్ని రోజుల క్రితం లాంఛనంగా ప్రారంభమైంది. దీంతో, దానయ్య- సుజీత్‌ల మధ్య దూరం ఏర్పడిందంటూ వార్తలొచ్చాయి.

# రాజ్ నిడుమోరుతో సమంత దీపావళి



నటి సమంత, బాలీవుడ్ దర్శకుడు రాజ్ నిడిమోరు డేటింగ్‌లో ఉన్నట్లు కొంతకాలంగా వార్తలు వస్తున్నాయి. ఆ వార్తలకు మరింత ప్రాధాన్యం చేకూర్చేలా తాజాగా రాజ్‌తో కలిసి సమంత దీపావళిని సెలబ్రేట్ చేసుకున్నారు. రాజ్ నిడిమోరు కుటుంబంతో కలిసి ఆమె దిగిన ఫొటోలు ప్రస్తుతం వైరల్‌గా మారాయి. బాణసంచా కాలుస్తోన్న ఫొటోలను షేర్ చేసిన సామ్.. 'నా హృదయం కృతజ్ఞతతో నిండిపోయింది' అని క్యాప్షన్ పెట్టారు. తరచూ వీరిద్దరూ కలిసి కనిపిస్తుండడంతో ఆ ఫొటోలు నెటిజన్‌లను ఆకర్షిస్తున్నాయి.

Edited, Printed, Published and Owned by MALLE NAGI REDDY Printed at LAXMI PUBLICATIONS H.No. 28-891/9, Journalist Colony, Chinthapally X Road, Miryalagda, Dist: Nalgonda-508207, Telangana.and Published at H.no.. 28 - 891/9, Chinthapally Bypass X Road, Miryalagda, Dist: Nalgonda-508207, Telangana."Editor: MALLE NAGI REDDY. RNI NO. TELTEL/2022/83470. Cell: 9666924232. gmail Id: manasakshi.in@gmail.com.